ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 11TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 167 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 167 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ మావోయిస్టులు మృతి..!



## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి


-కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
-భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
-పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
-శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
-రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్11:**
పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు,



## వరదసహాయ చర్యలను ముమ్మరం చేయండి

అధికారులను ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**హైదరాబాద్:** ఇటీవల రాష్ట్రంలో డు ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ న్ని వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ రు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో డాక్టర్.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖలవారీగా %-% ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు. రాష్ట్ర ప్రకృతి వివత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్య 1 దర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలతో చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు వరిహారాలను విడుదల చేయక పోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం జరిగిన జిల్లా లకు రూ.5 కోట్లను విడుదల చేశామన్నారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



## మెదక్ పట్టణంలో మరోమారు వర్ష బీభత్సం

భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం



## గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు
కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి



**హైదరాబాద్,సెప్టెంబర్11:**
గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు

## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

**లక్నో ,సెప్టెంబర్11:**
ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ-(దిషా) సమావేశానికి అధ్యక్షత



## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు



# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.

హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల
మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.
వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## వరదసహాయ చర్యలను
# ముమ్మరం చేయండి

నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని సమావేశంలో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమా వేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికా రులకు సూచించారు. సచివాలయంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్తో కలిసి సమీక్ష నిర్వ హించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికా రులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్
## మావోయిస్టులు మృతి..!

ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టు దాడులు మళ్లీ భయాందోళన కలిగించాయి. గురువారం గరియాబంద్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇప్పటి వరకు పది మంది మృతి (%వజ జూవశీజుశ్రీవ ఎఱవ%) చెందినట్లు సమాచారం. వీరిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక సభ్యుడు మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. రాయ్‌పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా ఈ ఎన్‌కౌంటర్ను ధ్రువీకరించారు. గరియాబంద్‌లో భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య కాల్పులు జరిగాయని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మరికొందరు మావోయిస్టులు మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం చేశారు.

దంతేవాడలో పేలుడు %-% జవాన్లకు గాయాలు
ఈ ఘటనతో పాటు దంతేవాడ జిల్లాలో ఉదయం మరో దాడి చోటుచేసుకుంది. పల్లి-బార్సూర్ రహదారి వద్ద ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు సీఆర్పీఎఫ్ సిబ్బంది గాయపడ్డారు. తెల్లవారుజాము నుంచి భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. దంతేవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ, మందుపాతరలను నిర్మూలించేందుకు ఆపరేషన్ చేపట్టాం. ఈ సమయంలో పేలుడు జరిగింది. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. వారిలో ఒకరు ఇన్‌స్పెక్టర్ అని తెలిపారు

గాయపడిన జవాన్ల పరిస్థితి
ప్రెజర్ బాంబ్ పేలుడులో గాయపడిన సిబ్బంది సీఆర్పీఎఫ్ 195వ బెటాలియన్‌కు చెందినవారని అధికారులు వెల్లడించారు. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ టీమ్ సభ్యుడు కూడా గాయపడ్డాడు. వారిని తొలుత దంతేవాడ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్‌కు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

మావోయిస్టులపై కట్టుదిట్టమైన చర్యలు
ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు గత కొంతకాలంగా మళ్లీ ఉధృతమవుతున్నాయి. భద్రతా బలగాలు సుదీర్ఘకాలంగా వారిని నిర్మూలించేందుకు ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర కమిటీ సభ్యుడు మరణించడాన్ని పోలీసులు కీలక విజయంగా పరిగణిస్తున్నారు.

పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే
గరియాబంద్ అటవీ ప్రాంతంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా బలగాలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రజలకు ఎలాంటి అప్రమత్తత అవసరం లేదని, పరిస్థితి అదుపులో ఉందని భరోసా ఇచ్చారు. ఈ ఘటన మళ్లీ ఒకసారి మావోయిస్టు సమస్య ఎంత తీవ్రంగా ఉందో గుర్తు చేసింది. భద్రతా బలగాలు ధైర్యంగా ఎదుర్కొంటున్నప్పటికీ, సమస్య పూర్తిగా నిర్మూలించేందుకు ఇంకా సమగ్ర చర్యలు అవసరమని నిపుణులు భావిస్తున్నారు.

### 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్11: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొల్పుతోంది. కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి ఆధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డ్ తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల ఆలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరలేదు. మెయితీలు, కుకీజోలను దూరంచేసేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపూర్ సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి.
మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు- చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజలు, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా ఆలోచనలు కలిగితేనే ఈశాన్య భారత రాష్ట్రం శాంతి సాధించగలదు. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

# ట్రంప్ చెలగాటం..భారత్‌కు ఇరకాటం

### అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు

వాషింగ్టన్,సెప్టెంబర్11:
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం ఆర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన బరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. బరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్
మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సైతం అభిప్రాయపడ్డారు. సరకంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మారాయి. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను
50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకోకుండా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా అనిపిస్తున్నా దీర్ఘకాలంలో భారత్ ఇరకాటంలో పడే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకునేట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లక్ష్యాలకి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌కు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

### మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

హైదరాబాద్,సెప్టెంబర్11: మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి
రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్‌ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఆ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఆ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకు చీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

### బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతులకు
# నిర్దిష్ట గడువు

న్యూఢిల్లీ,సెప్టెంబర్11: పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్దేశ సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమేటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి - టైమ్ లైన్లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.
అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వనుందే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## హైదరాబాద్‌లో
# కుండపోత వర్షం

హైదరాబాద్,సెప్టెంబర్11: నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ- పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు- కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ-వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. అరేబ్ బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజపల్లిలో 9.2 సెం.మీ, పాతూరులో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

### మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

మెదక్,సెప్టెంబర్11: మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం నాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్లు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్లు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కాని వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులు మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్లు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## ఓట్ చోరీపై
# అణుబాంబులాంటి ఆధారాలు

వహించారు. కలెక్టరేట్‌లోని ఐడీఓసీ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించనని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్స్‌పో-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దీ చోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయనేది వాస్తవమని, వాటికి మాకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

# అవి కొంటేనే యూరియా ఇస్తాం..

- రైతులను ముప్పతిప్పలు పెడుతున్న వ్యాపారులు
-యూరియా కొరతతో రైతులకు ఇబ్బందులు
- వారి అవసరాన్ని క్యాష్ చేసుకుంటున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు




దొమ్మటి రాజేష్ అక్షరం ప్రతినిధి పెద్దపల్లి

ఈ ఏడాది కరెక్ట్ సీజన్ ప్రారంభమైన కొద్ది రోజులకే పంటలకు అత్యంత అవసరమైన యూరియా ఎరువు కొరత ఏర్పడింది ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మధ్యమ కాలములోకి వచ్చిన ఇంకా అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులోకి రాకపోవడంతో రైతులు నా ఇబ్బందులు పడుతున్నారు కొంతమంది పెద్ద రైతులు ముందస్తుగా యూరియా కొనుగోలు చేసి నిలువ చేసుకోవడంతో ఈ కొరత మరింత ఎక్కువగా మారింది. ఈ నేపథ్యంలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎరువుల వ్యాపారులు అందిన కాడికి దోచుకుంటున్నారు అనే ఆరోపణలు వినవస్తున్నాయి. అధిక ధరలకు విక్రయించడంతోపాటు ఇతర ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామని చెబుతుండడంతో అవసరం లేకపోయినా రైతులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి కల్పిస్తున్నారు.ఇంత జరుగుతున్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.

యూరియా కోసం పడి కాపులు....
మార్కెట్లో అతి తక్కువ ధరకు దొరికే యూరియా ప్రస్తుతం కొరత ఏర్పడడంతో రైతులు ఎరువుల దుకాణాల చుట్టూ తిరుగుతూ రోజుల తరబడి పడి కాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో గంటల తరబడి క్యూలైన్లో నిలబడిన ఎరువు బస్తా దొరకడం గగనంగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.
మొదట వ్యవసాయ సహకార సంఘాలు డీసీఎంఎస్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలకు యూరియా పంపించి రైతులకు అందించే ఏర్పాట్లను అధికారు యంత్రాంగం చేపట్టింది. ఇటీవల ఎరువుల దుకాణాలకు కూడా యూరియా సరఫరా చేస్తున్నారు. అయితే ఎరువుల దుకాణాల యజమానులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని యూరియా కోసం వచ్చే రైతులను తమ వద్ద ఉన్న ఇతర ఎరువులు క్రిమిసంహారక మందులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో కొంతమంది రైతులు అవసరం లేకపోయినా కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.
అయితే యూరియా ఎరువు బస్తా 266 50 పైసలు ఉండగా మార్కెట్లో 330 నుండి 350 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. అలాగే నానో యూరియా అర లీటర్ బాటిల్ 150 రూపాయలకే విక్రయించాలని జిల్లా కలెక్టర్ పోయే శ్రీహర్ష స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ 200 నుండి 225 రూపాయల వరకు అమ్మకాలు చేపడుతున్నారు.

అయితే వీటి నియంత్రించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల నుండి అందిన కాటుకు దోచుకుంటున్నారని ఆరోపణ వినవస్తున్నాయి.



డీఏపీ కొంటేనే యూరియా ఇస్తామంటున్నారు..
... గుడాల శ్రావణ్, రైతు దస్తగిరి పల్లె

తమకు రెండు యూరియా బస్సులు అవసరం ఉండి వద్దంట పెద్దపల్లి పట్టణంలో తిరుగుతున్నానని ప్రస్తుతం ఇక్కడ శ్రీ లక్ష్మీ ఎరువుల దుకాణంలో యూరియా ఉందని వస్తే తమ వద్ద ఉన్న డి ఏ పి లీటర్ బాటిల్ కొనుగోలు చేస్తేనే ఇస్తామని చెబుతున్నారని మండలంలోని దస్తగిరి పల్లి గ్రామానికి చెందిన గుడాల శ్రావణ్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు.
తాను చిన్న సన్నకారు రైతునని తనకు అవసరమున్న యూరియా కాకుండా వేరేది కొనుగోలు చేసే అవకాశం కూడా లేదని ఇప్పుడు తన పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.
ఏ ఎరువుల దుకాణం కి వెళ్ళిన ఏదో ఒక లింక్ పెడుతూ యూరియా అమ్మకాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



వ్యాపారులతో అధికారులకు కుమ్మక్కు..
... బిజెపి నాయకుడు శ్రీనివాసరావు

యూరియా కొరత నేపథ్యంలో అవసరమైన రైతులకు సక్రమంగా ఎరువుల సరఫరా చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని బిజెపి నాయకుడు ఎల్లంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. యూరియా అమ్మకాల సందర్భంగా రైతులను ఇష్టానుసారం వ్యాపారులు దోచుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఈ విషయంలో వ్యాపారులతో అధికారులు కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. యూరియా కొరత నివారణకు తగిన చర్యలు చేపట్టాలని చిన్న సన్న కారు రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



పెద్ద రైతుల వద్ద యూరియా నిల్వల వల్లే ఈ సమస్య
... జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నుల యూరి అవసరముండగా ఇప్పటివరకు 26, 550 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెలాఖరు వరకు 3450 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని ఆయన పేర్కొన్నారు. యూరియా అమ్మకాలపై వ్యాపారులు చేస్తున్న అంశమై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసులు అక్షరం ప్రతినిధి వివరణ కోరగా ఆయన ఈ విధంగా స్పందించారు.
అయితే ఇప్పటికే పెద్ద రైతుల వద్ద యూరియా నిల్వలు ఉండటం వల్ల కొరత ఏర్పడిందని ఆయన తెలిపారు. యూరియా ఆధార్ కార్డు ఆధారంగా పంపిణీ చేయడం వల్ల ఇలాంటి సమస్య ఉత్పన్నమైందని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
చిన్న సన్న కారు రైతులకు ఎలాంటి లింకు పెట్టకుండా ఎరువు బస్తాలు ఇవ్వాలని ఆయన వ్యాపారులను ఆదేశించారు.

## మేడిపల్లి విద్యుత్ లైన్ సమస్యపై కాంగ్రెస్ నేతల వినతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధి ఎన్టిపిసి మేడిపల్లి గ్రామం హనుమాన్ గుడి వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌ను పక్కకు మార్చాలని టీఎస్ఎన్‌పీడీసీఎల్ అధికారులను కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ సబ్ ఇంజనీర్‌కు లేఖ అందజేశారు.
మల్లేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనలతో గుడి ఎదురుగా ఐమాక్స్ లైట్లు, ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు నిర్ణయించారని, అయితే విద్యుత్ లైన్ సమస్యపై ప్రజలు తమకు తెలియజేయడంతో ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు లేఖ ఇచ్చినట్టు తెలిపారు. సబ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ అధికారులకు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## వరదల్లో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే: జాజాల







కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్11/ అక్షరంన్యూస్:
ఇటీవల కురిసిన భారీ వర్షా లకుతాడవాయ్ మండలకేంద్రంలోని ఎంద్రి యాల్ సంతాయిపేట చిట్యాల గ్రామాలలో భారీ వరదలకు కొట్టుకుపోయిన పంట పొ లాలనుఎల్లారెడ్డిమాజీఎమ్మెల్యేజాజాల సు రేందర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసిగు రువారంపరిశీలించారు ఎంద్రియల్ గ్రామం లో భారీవర్షాలకు దెబ్బతిన్న పత్తి సోయా బీన్ మొక్కజొన్న పంటలను పరిశీలించిన అనంతరం సంతాయిపేట చిట్యాల గ్రామా లలో వరద బీభత్సానికి వందల ఎకరాల రైతుల పొలాల్లో ఇసుక మేటలు రాళ్లు మ ట్టి దిబ్బలు పేరుకుపోయిన పంట పొలాల ను పరిశీలించారు ఈసందర్భంగా గ్రామస్తు లు వరదలవల్ల తామునష్టపోయిరెండు వా రాలు గడుస్తున్న అధికారపార్టీ నాయకులు గాని ప్రజాప్రతినిధులుగానిస్పందించడం లే దని మాజీ ఎమ్మెల్యే సురేందర్ తో మొరపె ట్టుకున్నారు ఈసందర్భంగా ఆయన రైతు లుధైర్యంగాఉండాలనిబిఆర్ఎస్ పార్టీ రైతు లకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భరో సా కల్పించారుప్రభుత్వంవెంటనేస్పందించి నష్టపోయిన రైతులకుఎకరానికి లక్షరూపా యల నష్టపరిహారాన్ని అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి డిమాం డ్ చేశారుఈకార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలురైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రేమవిఫలమైందని యువతి ఆత్మహత్య

కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్11/ అక్షరంన్యూస్: ప్రేమ విఫలమైందన్న మన స్థాపంతోఓయువతిఆత్మహత్యకుపాల్పడిం ది తాను ప్రేమించినవ్యక్తి తన ప్రేమను తి రస్కరించడంతోఆమెఈతీవ్ర నిర్ణయంతీసు కుంది ఈ సంఘటన ఎల్లారెడ్డి మండల కేం ద్రంలోని సబ్దల్పూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది ఎల్లారెడ్డి పట్టణఎస్సై బొ జ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లా రెడ్డి మండలం సబ్దల్పూర్ గ్రామానికి చెంది న బత్తుల రామచందర్ కు ఇద్దరు కుమార్తె లు ఉన్నారుఐదు రోజుల క్రితం రామచంద ర్ చిన్నమ్మ అంజవ్వ మరణించడంతో ఈ నెల10వ తేదీ ఉదయం ఆయన భార్య గం గమనితో కలిసి భవానిపేట్ గ్రామానికి దిన కర్మకై వెళ్లారుఆ సమయంలో పెద్ద కుమార్తె సావిత్రి (19) ఇంట్లోఒంటరిగా ఉంది ప్రతి రోజులాగే ఉదయం9గంటలకు ఎల్లారెడ్డిలో నికంప్యూటర్ క్లాస్‌కువెళ్లిమధ్యాహ్నం3 గం టలకుతిరిగి ఇంటికివచ్చిందిఅదే సమయం లో అదేగ్రామానికి చెందినబత్తుల లక్ష్మయ్య రామచందర్ ఇంటికి వచ్చిటీవీ చూస్తుండ గా కరెంట్ పోయి మళ్లీ రావడంతో ఇంట్లో ఉన్న సావిత్రినిటీవీ ఆన్ చేయమని పిలిచా డు ఆమెస్పందించకపోవడంతో గదిలోకి వె ళ్లి చూడగా సావిత్రి ఫ్యాన్‌కునైలాన్ తాడు తోఉరివేసుకొని మృతి చెందినట్లు గమనిం చాడు ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యుల కు తెలపగా తండ్రి రామచందర్ ఇంటికి చే రుకొని బెడ్రూంలోకి వెళ్లి చూడగా ఒక లాం గ్ నోట్‌బుక్‌లో సావిత్రి వదిలిన రాత కని పించింది అందులో శెట్టిపల్లి సంగారెడ్డి గ్రా మానికి చెందిన మార్గపు ప్రదీప్‌తో తనకు ప్రేమ సంబంధం ఉందని ఇటీవల ప్రదీప్ త నతో సరిగా మాట్లాడక ప్రేమపేరుతోమోసం చేశాడని పేర్కొనిఉందని తెలిపారుఈఘట నపై తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు



## తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం.

సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం.
సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి.
పోరాటయోధుల త్యాంగం చిరస్థాయిగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో ప్రారంభమైన పోరాట వారోత్సవాలు.
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం /సుజాతనగర్/ సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ -
: నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్దం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం, నాయకులగూడెంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని, పేద రైతుల భూదాస్య నిర్మూలన, జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను, స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, పాఠ్యముషాల్లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా,





రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు. మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, కె రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, అజిత్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు యూసుఫ్, బోయిన విజయవకుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, శ్రీను, రమేష్, నరేష్, మెదిని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు






**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర పల్లి గ్రామములో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 58 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 5 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించామని తెలిపారు. మండలంలోని మాచనపల్లి గ్రామములో డాక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 113 మంది గ్రామస్తులకి మందులు పంపిణీ చేశారు. 5 గురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించామని తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని ధర్మారం ఎస్సీ కాలనీలో డాక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 52 మంది కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించారు. మోత్కులగూడెం, హనుమాండ్ల పల్లి కాలనీ లో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 86 మంది కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి అందులో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించారు. ఈ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా ప్రజలకు వివరించి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతజ్ డ్రై డే ల పై అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ దిలీప్ కుమార్,డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ సదానందం, ఏఎన్ఎంలు రజిత,సావిత్రి,సరళ, కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా మరియు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**
యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. పాల్వంచ (నవభారత్) కె ఎస్ ఎం ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు,జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మత్తుకు బానిస అవడానికి అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు,సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని సూచించారు.గంజాయి,డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని,ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా విద్యార్దినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు మరియు పాల్వంచ ఎస్సై సుమన్,కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగాజాతీయఅటవీశాఖ అమరవీరుల దినోత్సవం





**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్11/ అక్షరంన్యూస్:**
కామారెడ్డి జిల్లాకేంద్రంలో అ టవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువా రం జాతీయఅటవీఅమరవీరుల దినోత్స వాన్ని ఘనంగానిర్వహించారుఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగాజిల్లా అటవీశాఖ అధికారిని నిఖిత హాజరయ్యారు ఈ సంద ర్భంగా ఆమెవిధి నిర్వహణలో అశువులు బాసిన అమరవీరుల ఆశయాలు నిబద్ధత ను గుర్తిస్తూ గౌరవిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలనిఅమరవీరులచిత్రపటాలకుపూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అట వీ గ్రామాల్లోఉన్నగిరిజనులతోఅటవీసిబ్బం దిసఖ్యతతో ఉండివారికి అటవీరక్షణ వన్య ప్రాణి సంరక్షణపట్ల అవగాహన కార్యక్రమా లు చేపట్టి వారినికూడా అటవీ రక్షణలో భా గస్వాములను చేయాలని సూచించారు అ నంతరం జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుండి 120 మందిసిబ్బందితోవన్య ప్రాణు లసంరక్షణపై ప్రజలకుఅవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ చేపట్టారుఈకార్యక్రమంలో అట వీ శాఖ డివిజన్ అధికారులురామకృష్ణ సు నీత ఎఫ్ఆర్ఓలు డిఆర్ఓలు ఎఫ్ఎస్ ఓ లు ఎఫ్ బి లు తదితరులు పాల్గొన్నా

## 110 సంవత్సరాలు నిండిన పోచమ్మకు సన్మానం.



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 11(అక్షరం న్యూస్)**
110 సంవత్సరాలు నిండిన ఓ అవ్వకు ఘన సన్మానం స్థానిక వివరాలకు వెళితే
ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి పోచమ్మ భర్త పేరు మైసయ్య పోచమ్మకు ఐదుగురు బిడ్డలు ఐదుగురు కొడుకులు అందరికీ పెళ్లిళ్ల చేసి మనుమలు మనవరాలను మునిమానుమరాలను చూసిన చూసి 110 సంవత్సరాలు నిండిన సందర్భంగా మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య 110 సంవత్సరాలు నిండిన ఆ తల్లికి ఘన సన్మానం చేశారు కార్యక్రమంలో తాళ్లపల్లి అంజయ్య, తాళ్లపల్లి దుర్గయ్య, తాళ్లపల్లి రామస్వామి, గాజుల సమ్మయ్య, మహేందర్, రాజు, స్వామి, రవికుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరం



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 11/ అక్షరం న్యూస్**
:కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని దేవన్ పల్లి గ్రామంలో మత్తమాల పీహెచ్ సి వైద్యులు శరత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారుఇటీవల కురుస్తున్న వర్షాలతో మ లేరియా వైరల్ ఫీవర్ వంటివ్యాధులు సులభంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలకు అవగాహ న కల్పించారు ప్రజలుతాగునీటిని మరిగించివాడు కోవాలని అలాగేపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారువైరల్ ఫీవర్ ఉన్న వా రిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలోహెల్త్ సూపర్వైజర్ లు గ్రామస్తులు పాల్గొన్నారు

## షెడ్యూల్ ప్రకారం వాక్సినేషన్ చేయాలి

**టూర్ ప్రోగ్రాం ప్రకారం సూపర్ వైజర్ ఏఎన్ఎం లు క్షేత్ర పర్యటన చేయాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 11 అక్షరం న్యూస్**
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమాన్ పూర్ మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్లూరు లను తనిఖీ చేశారు అల్లూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు సిబ్బంది వారి వారి యూనిఫాం తప్పక ధరించాలి అని అన్నారు సమయపాలన పాటించాలి అని అన్నారు. వ్యాధి నిరోదక కార్యక్రమంలో వ్యాక్సిన్ క్యారియర్ ను ఎండకు తగలకుండా చూడాలి అని షెడ్యూల్ ప్రకారం వాక్సినేషన్ చేయాలి అని అన్నారు. టూర్ ప్రోగ్రాం ప్రకారం సూపర్ వైజర్ , ఎ.ఎన్ఎం లు క్షేత్ర పర్యటన చేయాలి అని అన్నారు. జ్వరం కేసులకు డెంగ్యూ రాపిడ్ టెస్ట్ చేయాలి అని, పాజిటివ్ వచ్చిన వారి శాంపిల్స్ ఎలిసా టెస్ట్ కు పంపాలి అని అన్నారు. గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేసి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి, రెండవ పరీక్ష చేయించాలి అని, మూడు, నాలుగవ టెస్ట్ లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలో పరీక్ష చేయించాలి అని, అదే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. హైపర్ టెన్షన్, మధుమేహం గలవారికి ఫాలో అప్ చేయాలి అని మందులు సకాలం లో అందించాలి అని అన్నారు. సిబ్బంది ఎవరైనా విధులు సక్రమంగా నిర్వహించక పోయినచో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. శ్రీరాములు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ దీవెన మరియు ఏఎన్ఎం లు, ఫార్మసిస్ట్, ఆశలు పాల్గొన్నారు



## జేబీపీ పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా నిట్ట నరసింహారావు నియామకం.

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .**

**భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ / సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ - :**
జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా పట్టణంలోని ఎర్రగుంటకు చెందిన నిట్ట నరసింహ రావును నియమిస్తూ గురువారం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కామేష్ మాటాడుతూ బహుజన రాజ్య స్థాపనకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, 85 శాతం ఉన్న బహుజనులందరూ ఏక తాటి పైకి వచ్చి రాజ్యాధికారం సాధించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు నరసింహరావు మాట్లాడుతూ ప్రజలు ఎగుర్కొంటున్న సమస్యలపై పట్టణ వ్యాప్తంగా పర్యటించి సమస్యల పరిష్కారం కోసం బూత్ స్థాయి నుండి కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నరసింహరావు ఆధ్వర్యంలో 30 మంది యువకులు పార్టీలో చేరారు. వారికి యెర్రా కామేష్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్ నరసింహ రావు ను అభినందించారు. బొల్లం రఘు,వంక వసంత్, చాణక్య, నిట్ట వరుణ్, కొలుకుల పవన్, గుడివాడ ఆదిత్య తదితరులు పార్టీలో చేరారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 11/ అక్షరం న్యూస్:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మేడిపల్లి సంపత్ తండ్రి పాపయ్య మృతిచెందగా వాళ్ళ కుటుంబాన్ని పమర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రాగడ సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

### ...రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

### లిలిమంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11 అక్షరం న్యూస్‌బీ**

మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి గారికి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాతనాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. లిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. లిలిటీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ,లి మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



పిల్లలు మంచి నాయకత్వ క్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగకార్మికుల నూతన మండల కమిటీ ఎన్నిక

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గం మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో గ్రామ పంచాయతీలో పని చేసే కార్మికులు అందరూ సభ ఏర్పాటు చేసుకొని కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు గురించి చర్చించి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులుగా .పశువుల . భీమయ్య..మండల ప్రధాన కార్యదర్శిగా మలేం సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తూడు రీ.శ్రీనివాస్ ను ఉపాధ్యక్షులుగా బాణాల రాజేష్.. కోశాది కరిగా తమ్మనవేని శంకర్.మరియు కమిటి సభ్యులను ఎన్ని కోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సి. ఐ. టీ. యు..మండల కన్వీనర్ ఆడారి.నర్సింగరావు జిల్లా కోశాధికారి.ఎమ్ . రామాచారి జిల్లా ఉపాధ్యక్షులు జలపతి రావు.దొంతుల పోచం నాయకులు పాల్గొన్నారు




## 13న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### - సీపీ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబరు 11 అక్షరం న్యూస్:**

రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఓదెల కోర్టు ఆవరణలో జెండా ఎగరవేసిన న్యాయమూర్తి మంజుల



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్)**

79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఓదెల కోర్టు ఆవరణంలో జాతీయ జెండాను ఎగరవేసిన జూనియర్ సివిల్ జడ్జి మంజుల ఈ సందర్భంగా న్యాయమూర్తి మంజుల మాట్లాడుతూ 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆగస్టు 15వ తేదీన మనమందరము స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు ప్రపంచంలో ఎక్కడున్నా జాతీయులు అందరం ఆగస్టు 15వ తేదీన స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా పండుగ గా జరుపుకుంటున్నామని అన్నారు మన దేశం విముక్తి లభించిన రోజును స్వతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ దాదాపు 200 ఏండ్ల బ్రిటిష్ కాలంలో బానిసత్వాన్ని భారతదేశ చవిచూసింది అని 1974 వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన మన దేశం ఈ బానిసత్వం నుండి విముక్తి పొందిందని అప్పటి నుంచి ఆగస్టు 15వ తేదీ మనం స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు ఈ వేడుకలు జరుపుకునేందుకు వీలుగా ఆగస్టు 15 జాతీయ సెలవు దినముగా పాటించడం జరుగుతుందని అన్నారు మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వతంత్ర సమరయోధులు త్యాగాల ప్రతిఫలం అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనం స్వతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకోవాలని అదేవిధంగా వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశం ఉన్నతకి మా వంతు కృషి చేయాలని వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో ఆ కలలను మనమందరం సహకారం చేయాలని ప్రపంచవ్యాప్తంగా మన దేశం కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అని అన్నారు ఓదెల లో కోర్టు ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారిగా ఆగస్టు 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జండా ఎగరేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆకారం సర్వోత్తమ్ రెడ్డి అడ్వకేట్ దొడ్డిపల్లి సారయ్య అడ్వకేట్ అంబాల నరసయ్య అడ్వకేట్స్ దొడ్డిపల్లి సూర్యనారాయణ అడ్వకేట్స్ వంగల యుగంధర్ రెడ్డి అడ్వకేట్ ఆకారపు రామకృష్ణ రెడ్డి అడ్వకేట్స్ అంబాల రాజు అడ్వకేట్ తో పాటు లక్ష్మణ్ సాయికుమార్ అడ్వకేట్ తాగాపు రమేష్ తోపాటు పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## అటవీ అమరవీరులకు జోహార్లు

### ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 11 అక్షరం న్యూస్**

అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లిఅటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలోలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### - అధ్యక్షుడిగా శ్రీనివాస్-ప్రధాన కార్యదర్శిగా గోపి

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 11 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుడ్ల శ్రీనివాస్ (సాక్షి స్టాఫ్ రిపోర్టర్) ఎన్నికయ్యారు. గురువారం రీక్రియేషన్ క్లబ్బులో ప్రెస్ క్లబ్ ఎన్నికల నామినేషనులు, ఉపసం హరణలు జరిగాయి. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడి బాద్యత కోసం రెండు నామినేషన్లు దాఖలు కాగా, ఒకరు పోటీ నుండి విరమించుకున్నారు. దీంతో గుడ్ల శ్రీనివాస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల ఇండ్లస్థలాలు, ఇండ్లకోసం పాటుపడతానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి గోపాల్ (టివి5), ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), తిర్రి తిరుపతి గౌడ్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా ఆరెల్లి మల్లేష్ (వార్త), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జంగిలి రాజు యాదవ్ (హెచ్ఎం టివి), సహాయ కార్యదర్శులుగా ఆర్కుటి మల్లేష్ యాదవ్ (నమస్తే తెలంగాణ) , కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్), అనకట్ల ప్రసాద్ (360 న్యూస్), కార్యవర్గ సభ్యులుగా మర్రి సతీష్ రెడ్డి (సాక్షి), తిర్రి శంకర్ (99న్యూస్), సంకె రాజు (మహా టివి), నాగిశెట్టి శ్రీనివాస్ (24క్ష్7), కొయ్యడ తిరుపతి (నమస్తే తెలంగాణ) సాబీర్ పాషా (మనం), తిర్రి సుధాకర్ గౌడ్ (సిటికేబుల్), మాచర్ల వంశీక్రిష్ణ (ఐన్యూస్), నగునూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), తూర్పాటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎర్రోజు వేణుగోపాల్, సహాయ అధికారులుగా బందెల రాజశేఖర్, తంగళ్ళపల్లి మధుసూధన్ ఎన్నికలు నిర్వహించారు.





## దళారులకు అడ్డగా మారిన బ్యాంకులు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్**

:-కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్నటువంటి బ్యాంకులు దళారులకు అడ్డగా మారాయని సిపిఐ నాయకులు మంద భాస్కర్ ఆరోపించారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు పంట పండించేందుకు డబ్బులు లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని దళారులు మీ ఇబ్బందులను మేమే తీరుస్తామంటూ మాయమాట చెపుతూ బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కైన దళారులు రైతులను మోసం చేస్తూ వాళ్ళ దగ్గర కమిషన్ పేరుతో వేల రూపాయలు కాజేస్తున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న దగ్గర వేల రూపాయలు కాజేస్తున్న, బ్యాంక్ సిబ్బంది, దళారులు ఇంత%శ్రీ% దారుణానికి పాల్పడుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకుపోవడం చోద్యంగా ఉందన్నారు. ఈ అన్యాయాన్ని అరికట్టే వారు లేరా అని రైతులు లబో దిబో అని మొత్తుకుంటన్నారు. దళారుల ఆగడాలను అరికట్టాలని, సంబంధిత బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యూరియా కొరతకు కారణం ఎవరు

### తెలంగాణ శ్రీనివాస్ నాయక్



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ :**

-తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరతకు కారణం ఎవరు?నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ప్రశ్నించారు పేదవాళ్లను,రైతులను మోసం చేయడం విమర్శించడం వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని దౌర్జన్యమే ధ్యేయంగా పెట్టుకుని గద్దెనెక్కి పరిపాలించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. 4జి 5జి లలో జన్మించి లగ్జరీ జీవితాన్ని గడుపుతూ పేదవాళ్ల రైతుబిడ్డల గంజిలో ఉప్పు చూసి కులకడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. యూరియా కొరతకు పేద రైతుల సమస్యలు పరిష్కరించకుండా అధికార పార్టీ యూరియా కొరతకు “ఢిల్లీ “కారణం మరొక పార్టీ “గల్లీ ‘ కారణం ఇలా ఒకరిపై ఒకరు విమర్శిస్తూ కాలం గడపడం అలవాటుగా మారిందని ప్రశ్నిస్తే నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం వచ్చే రైతులకు కనీసం త్రాగడానికి “మంచినీళ్లు,నీడ కోసం “టెంట్లు” వేయకుండా పోలీసులను కాపలాగా పెడుతున్నారని ఇప్పటికైనా వాదోపవాదాలు ఆపి ప్రజా రైతు సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కోరారు.

## గురుకులపాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్11/ అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మైనారిటీ గురుకు ల పాఠశాలను గురువారం ఆర్డిఓ పార్థసిం హారెడ్డి తనిఖీ చేశారువిద్యార్థులతో మాట్లా డిన ఆయన వసతి గృహంలో నెలకొన్న స మస్యలపై అడిగి తెలుసుకున్నారు తరగతి గదులతో పాటు స్టోర్ రూమ్ వంటశాల పా ఠశాల పరిసరాలను పరిశీలించారు వర్షాకా లం ఉన్నందున విద్యార్థులకు అంటు వ్యా ధులు సోకకుండా పాఠశాల పరిసరాలతో పాటు బాత్రూమ్ లను ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉండేటట్లు చూడాలని ప్రిన్సిపల్ రఫత్ నుఆదేశించారు విద్యార్థులకుమెనూ ప్రకారంనాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిం చాలని సూచించారు మధ్యాహ్నం విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు అనంతరం పాఠశాలలో నిర్వహించిన హెల్త్ క్యాంపును సందర్శించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రఫత్ ఎల్లారెడ్డి డివిజన్ సామా జిక ఆరోగ్య అధికారి జి ఠాగూర్ సబ్ యూ నిట్ అధికారి గోవింద్ రెడ్డి మండల ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్ధన్ రెడ్డి ఎంఎల్ హెచ్ పి సంతోష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్



### రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయం

### గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ దే

### వడగళ్ల వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యానికి నష్ట పరిహార చెక్కులు పంపిణీ

### రైతుల అభివృద్ధికి మార్కెట్ కమిటీ నిధుల వినియోగం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 11 అక్షరం న్యూస్**

రైతు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మార్కెట్ కి సంబందించిన పలు అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు ఎమ్మెల్యే విజయరమణరావు ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో పోసిన దాన్యం వర్షానికి వరదలో కొట్టుకుపోయిన సందర్భంగా రైతుల ధాన్యానికి గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం తరుపున నష్ట పోయిన రైతులు అయిన చంచు మల్లయ్యకి 14,710 మరియు సారయ్యకి 19,635 మరియు రాములుకి 6,705 రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు ఇంతవరకు యూరియా అందజేయడం జరిగింది ఇంకా ఎంత వరకు యూరియా అందజేయాలనే అంశాలపై మరియు మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలపై సాధారణ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు యూరియా అందించే విషయంలో రైతులకు ఇబ్బందులు లేవు అని అన్నారు వర్షకాలం యాసంగి పంటలో వడగళ్ళ వర్షం కురిసి వరి ధాన్యం కొట్టుకుపోవడంతో మార్కెట్ ను సందర్శించి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం మార్కెట్ చైర్మన్, మ్యానేజర్ ప్రవీణ్ మా సూచనల మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేయడం జరిగిందని ప్రభుత్వం నుండి నష్ట పరిహార చెక్కులను నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారి అందించడం జరిగిందని అన్నారు రైతుల కోసం నిరంతరం పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ యూరియా కొరతలేదని కావాలనే కొంతమంది ప్రజలను రెచ్చగొడుతున్నారని నాకు రైతుబిడ్డగా రైతు నాయకుడిగా పూర్తిస్థాయిలో వ్యవసాయంపై అవగాహన ఉందని రైతులందరూ సంతోషంగా ఉన్నారని ప్రతి గ్రామంలో ప్రతి రైతు పంటకు రెండో సారీ మూడో సారీ యూరియాను చల్లడం జరిగిందని 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో పాలు పోక యూరియా వేషం వేసుకొని రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు పది సంవత్సరాల పాలనలో రైతులను హరిగోసపుచ్చుకున్నారని వడ్ల కటింగ్ పేరుతో ఐదు కిలోలు 10 కిలోలు 20 కిలోలు కటింగ్లు పెట్టారని ఒకవేళ వడగండ్ల వర్షం పడితే సగం సగం మాట్లాడుకునే పరిస్థితి అప్పుడు ప్రభుత్వంలో ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వడ్ల కటింగ్ లేకుండా దించిపిస్తున్నామని తడిసిన మరియు రంగు మారిన ముక్కిపోయిన గింజ కటింగ్ లేకుండా రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వడ్లు దిగుమతి చేపించడం జరిగిందని అలాగే విక్రయించిన వడ్లకు 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఏ ఊరికి వెళ్లిన గత ప్రభుత్వం రైతులను ఏవిధంగా ఇబ్బందులు పెట్టినది అని రైతులే చెప్తారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామానికి వెళ్లిన రైతులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఎండబెడతారని అన్నారు రైతుల కోసం నియోజకవర్గంలో అదనంగా 13 నుండి 1400 మెట్రిక్ టన్నుల యూరియాను దింపి నిల్వ ఉంచడం జరిగిందని పేర్కొన్నారు


ప్రభుత్వం మంచి కార్యక్రమాలను చేపడుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ సంఘం ఖాతాలో ఉన్న దాదాపు మూడు కోట్ల రూపాయలను రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లరెడ్డి ఎం ప్రవీణ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు వ్యవసాయ మార్కెట్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం రోడ్ (కొత్తగూడెం ) నుండి బెల్గావి ఎక్స్ప్రెస్, కాజీపేట రైళ్ళను పునరుద్ధరించాలి

### మణుగూరు నుండి తిరుపతికి, షిరిడీకి ప్రత్యేక రైలు నడపాలి

### కాకతీయ ఎక్స్ప్రెస్ ను కొత్తగూడెం నుండి మణుగూరు వరకు పెంచి నడపాలి

### కొత్తగూడెం ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ కువెళ్లే దారిని రీ ఓపెన్ చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /11 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలివిలేకరులకు సీనియర్ సిటిజన్స్ కు రైల్వేస్ లో ఉచిత ప్రయాణ పాసులు కల్పించాలిసౌత్ సెంట్రల్ రైల్వే ఏవో రాజేంద్ర బాబు ను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందించిన సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డిసౌత్ సెంట్రల్ రైల్వే బి డి సి ఆర్ రోడ్ ఏవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్ర బాబును సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై.శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సాల్వతో పుష్పగుచ్చాలు అందించి సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరిస్తూ కొత్తగూడెం ప్రాంత రైల్వే సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం నుంచి బెల్గావి ఎక్స్ప్రెస్ ను గతంలో రద్దు చేశారని ఆ రైలును తక్షణం పునరుద్ధరించాలని, అదేవిధంగా కాజీపేట నుండి కొత్తగూడెం రైలును తక్షణం పునరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి చేశారు కాకతీయ ఎక్స్ప్రెస్ ట్రైన్ గతంలో మణుగూరు వరకు నడిపారని దానిని ప్రస్తుతం కొత్తగూడెం వరకు మాత్రమే నడుపుతున్నారని తిరిగి మణుగూరు వరకు పెంచి నడపాలని కోరారు డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన డబ్లింగ్ రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని తద్వారా కారేపల్లిలో రెండవ ప్లాట్ ఫామ్ కొత్తగూడెంలో మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ నిర్మించాలని చెప్పారు కొత్తగూడెం కేంద్రం నుండి అటు కొవ్వూరు రైల్వే లైను ఇటు భద్రాచలం మీదగా ఛత్తీస్ గడ్ కిరండోల్ వరకు రైల్వే లైన్స్ పూర్తి చేయడం ద్వారా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులు నత్త నడకగా నడుస్తున్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ వద్ద గతంలో రైల్వే ట్రాక్ పై ఉన్న దారిని మూసివేశారని దీనివలన మార్నింగ్ వాకర్సు పాదాచారులు, టూ వీలర్స్ మీద వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఈ దారిని ఏర్పాటు చేయాలని కోరారు పైన తెలిపిన రైల్వే సమస్యలను గౌరవ ఖమ్మం పార్లమెంటు సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి గారి ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో పాటు ఇండియన్ రైల్వే అధికారులకు మరియు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విన్నవించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా రైల్వే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్.ఎ‌ఓ. రాజేంద్ర బాబు మాట్లాడుతూ తప్పనిసరిగా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పెంచి నడుపుతామని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేపిస్తామని, బెల్గావి కాజీపేట రైళ్ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని, కొత్తగూడెం రాజీవ్ పార్క్ వద్ద దారి ఏర్పాటుకు పరిశీలన చేసి వాకర్స్ పాదాచారులు, టూ వీలర్స్ వెళ్లే విధంగా దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# నిరుపేద పేషెంట్‌కు శ్రీ సీతారామ సేవా సమితి అండ..!

**– రూ.5,000 ఆర్థిక సహాయం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు తమ సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి, ఆర్థికంగా కష్టాల్లో ఉన్న నిరుపేద మహిళకు సాయం అందించారు. ఎన్టీపీసీలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న కాసుల కమల అనే నిరుపేద మహిళకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. కమల ఇటీవల తన భర్తను కోల్పోయిన నేపథ్యంలో, కుటుంబానికి ఆదరణ లేక ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సేవా సమితి సభ్యులు స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లి ఆమె ఆరోగ్య స్థితిగతులపై సమాచారం తీసుకొని, మానసికంగా ధైర్యం చెప్పారు. సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... “సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా ధర్మం.. భవిష్యత్తులో మరింత మంది అవసరమైనవారికి అండగా నిలబడతామని” తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గోలివాడ చంద్రకళతోపాటు సభ్యులు కంది సుజాత, పిట్ట లలిత, కొండు రమాదేవి, కట్కూరి శాంతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సమాచార హక్కు చట్టం రాష్ట్ర డైరెక్టర్: ఎం ఏ సలీం**



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్11/ అక్షరంన్యూస్:**

అన్యాయాలు అక్రమాలు అ రాచకాల నుంచి తమకు తాము కాపాడు కునేందుకు భారతరాజ్యాంగంఅనేక హక్కు లతోపాటు రక్షణ కల్పించిందని ప్రతి విద్యా ర్థి విద్యార్థి దశ నుంచే ఇటువంటిచట్టాలపై అవగాహన పెంచుకోవాలని సమాచార హ క్కుచట్టంరాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం అన్నా రు గురువారం లింగంపేట్ మండల కేంద్రం లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ క ళాశాలలో సమాచార హక్కు చట్టం 2025 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రావు అధ్యక్షత వ హించగా ముఖ్య అతిథిగా ఆయన హాజర య్యారు ఈ సందర్భంగామాట్లాడుతూ 14 నుండి 18 ఏళ్ల పిల్లలు మాకు అన్ని తెలు సు అనే భావనలో ఉంటారని ఇది సరికా దన్నారు ఉపాధ్యాయులు చెప్పే విషయాల ను క్షుణ్ణంగా గ్రహించి మంచి ప్రవర్తన కలి గిన విద్యార్థులుగా జీవితలక్ష్యాలను సాధిం చాలని సూచించారు అనంతరం జిల్లా సల హాదారుడు సమాచార హక్కుచట్టం పరిర క్షణ కమిటీ న్యాయవాది టి నరసింహాచారి విద్యార్థులకుబాలకార్మికచట్టంగురించి వివ రించారు ఈకార్యక్రమంలో జిల్లా సమాచా ర హక్కుచట్టం పరిరక్షణ కమిటీ సలహాదా రుడు షేక్ మథార్ పాషా ప్రతినిధులు ప్రభా కర్ రెడ్డి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# ముగిసిన వందరోజుల కార్యాచరణ కార్యక్రమం





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ అన్నారు . జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయం లో గురువారం సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది అందరూ భాగస్వాములయ్యారని అభినందించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలతో భవిష్యత్తులో నగరంలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని అన్నారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడంలో కీల పాత్ర పోషించి మంచి పని తీరు కనబర్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. జ్ఞాపికలను అందుకున్న వారిలో సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ , సానిటరీ జవాన్ యూసుఫ్ , జూనియర్ అసిస్టెంట్ సౌమ్య , వార్డు అధికారులు రామకృష్ణ , మంగ , వార్డ్ అసిస్టెంట్ మహేష్ , కంప్యూటర్ ఆపరేటర్ లింగయ్య , ఎ ఇ జమీల్ , వర్క్ ఇన్స్పెక్టర్ సి హెచ్ ఆంజనేయులు , ఎలెక్ట్రిసియన్ తిరుపతి , లైన్ మెన్ శ్రీనివాస్ , టి పి ఓ నవీన్ , టి పి బి ఓ అశోక్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ శమంతక మణి , ఆర్ పి రమా జ్యోతి , సిస్టమ్ మేనేజర్ సుధాకర్ ఉన్నారు . వంద రోజుల పాటు కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామికి శాలువా కప్పి సత్కరించి మెమెంటో బహుకరించారు.పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా అంతకుముందు వార్డు అధికారులతో కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ సమావేశం నిర్వహించారు. తమ పరిధిలో ఉన్న పశువులను గణించాలని అన్నారు. చెత్త సేకరించే వాహనాలకు రూట్ మ్యాప్ రూపొందించాలని అన్నారు. ప్రతి ఇంటిని అస్సెస్మెంట్ చేసి ఇంటి నెంబర్ కేటాయించాలని అన్నారు. ప్రజలకు మున్సిపల్ సేవలను అందుతున్న తీరును వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్11/ అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డిమాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ గురువారం పలుబాధిత కు టుంబాలను కలిసి కుటుంబ సభ్యులను ప రామర్శించారు తనవద్ద గన్ మెన్ గా విధు లు నిర్వహించినదేమే గ్రామానికి చెందిన న వీన్ తండ్రి ఇటీవలమృతిచెందగా వారి ఇం టికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శిం చారుఅదే గ్రామానికిచెందిన మాజీ సర్పం చ్ సంగారావు నాయనమ్మ మృతి చెంద డంతో వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు చందాపూర్ గ్రామ మాజీ సర్పం చ్ గంగారెడ్డి సతీమణిఇటీవలరోడ్డు ప్రమా దంలో మృతి చెందగా చందాపూర్ గ్రామా నికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామా నికి వెళ్లి గత కొన్ని రోజుల క్రితం మృతి చెం దిన పైడాకుల నారాయణ బొంది చిన్న లిం గం కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించా రు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# కార్మికుల చెమట.. పెద్దలకు మూట!

**హైదరాబాద్ – తెలంగాణ కేసరి ప్రతినిధి**

కార్మిక సంక్షేమ బోర్డుకు కార్మిక శాఖ మంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. నిబంధనల ప్రకారం బోర్డు చైర్మన్ లేనప్పుడు రూ.50 కోట్లలోపు ఉన్న బడ్జెట్‌పై మాత్రమే కార్మిక శాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శి నిర్ణయాలు తీసుకోవచ్చు. అంతకంటే రూపాయి పెరిగినా బోర్డు చైర్మన్ నిర్ణయం తప్పనిసరి. ఈ వివాదాస్పద ఫైల్‌కు సంబంధించిన లావాదేవీలు నడుస్తున్న సమయంలో కార్మిక శాఖ ముఖ్యమంత్రి ఆధీనంలో ఉన్నది. దీంతో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్‌ను బోర్డు తాత్కాలిక చైర్మన్‌గా నియమించి, ప్రీమియానికి సంబంధించిన రూ.346 కోట్ల బడ్జెట్‌ను విడుదల చేయించారు. ఇది బోర్డు నిబంధనలకు విరుద్ధమని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్య కార్యదర్శి హోదాలో, లేదా బోర్డు తాత్కాలిక చైర్మన్ హోదాలో దానకిశోర్ ఈ నిర్ణయాన్ని అడ్డుకొని కార్మిక నిధిని కాపాడాల్సి ఉండె. కానీ అది జరగలేదు.

తమ కష్టంతో రక్తాన్ని చెమటగా మార్చి రూపాయి రూపాయి కూడబెట్టుకొన్న భవన నిర్మాణ కార్మికుల సొమ్ము గద్దల పాలైంది. వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన కార్మిక సంక్షేమ నిధిని కొందరు పెద్దలు కలిసి యథేచ్ఛగా కొల్లగొట్టారు. ముఖ్యనేత, ఆయన అనుచరులు, ఒక ముఖ్య అధికారి కలిసి పేదల సొమ్ము రూ. 346.36 కోట్లను పక్కదారి పట్టించారు. కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్య పథకాల నిర్వహణ ఇప్పుడు గాలిలో దీపంలా మారింది. ఈ పథకాల నిర్వహణ నుంచి ప్రభుత్వం అనూహ్యంగా తప్పుకొన్నది.

## కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా బోర్డు

రాష్ట్రంలో 2007 నుంచి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం అమల్లోకి వచ్చింది. దీనికి అనుగుణంగా ‘భవన కార్మిక సంక్షేమ బోర్డు’ ఏర్పాటు చేశారు. దీనికి కార్మిక శాఖ మంత్రి చైర్మన్‌గా ఉంటారు. చట్టం ప్రకారం కార్మిక శాఖ ఒక్కో కార్మికుడి నుంచి సభ్యత్వ రుసుము కింద ఏటా రూ.110 వసూలు చేస్తుంది. చెల్లించినవారికి ఐదేండ్ల గడువుతో లేబర్ కార్డు మంజూరు చేస్తుంది. లేబర్ కార్డు కలిగిన కార్మికుడిని సంక్షేమ బోర్డులో సభ్యుడిగా పరిగణిస్తారు. దీనికితోడు భవనాలు, నిర్మాణాల కాంట్రాక్టర్లు, ఓనర్ల నుంచి ప్రభుత్వం 1 శాతం సెస్ వసూలు చేస్తుంది. ఈ నిధులను కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఖర్చు చేయాల్సి ఉంటుంది. 3 కోట్లు విలువచేయని కంపెనీకి రూ.346 కోట్లు సభ్యులుగా ఉన్న కార్మికులు మరణించినా లేదా గాయపడి దివ్యాంగులుగా మారినా బోర్డు నుంచి బీమా సౌకర్యం కలుగుతుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక వైకల్య బీమా పథకాలను నిర్వహిస్తున్నది. ఈ బాధ్యతల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుకొన్నది. వాటి నిర్వహణ బాధ్యతలను ముంబైకి చెందిన ‘ట్రెయిల్ బ్లేజర్ ఇన్సూరెన్స్ బ్రోకర్ ప్రైవేట్ లిమిటెడ్’ అనే కంపెనీకి అప్పగించింది. ఈ మేరకు ఈ ఏడాది జూన్ 22న జీవో 12ను విడుదల చేసింది. ఈ జీవోను గోప్యంగా ఉంచింది. దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంక్షేమ బోర్డు తీసుకున్న నిర్ణయాలు, పనులను ఇక నుంచి ఈ బ్రోకర్ కంపెనీ మధ్యవర్తిత్వం చేస్తూ నిర్వహిస్తుందన్నమాట.బీమా నిర్వహణ అప్పగించిన రెండు రోజుల్లోనే ట్రయిల్ బ్లేజర్ బ్రోకర్ కంపెనీ ఖాతాలోకి రేవంత్ ప్రభుత్వం రూ.346 కోట్లు జమ చేసింది. బోర్డు తాత్కాలిక చైర్మన్ హోదాలో కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నిర్ణయం తీసుకున్నారు. ట్రెయిల్ బ్లేజర్ ఇన్సూరెన్స్ బ్రోకర్ ప్రైవేట్ లిమిటెడ్ ఓ అనామక కంపెనీగా తెలుస్తున్నది. దీని అధీకృత వాటా మూలధనం కేవలం రూ.3 కోట్లుగా, చెల్లింపు మూలధనం రూ 2.50 కోట్లు మాత్రమే ఉన్నది. ఇంత చిన్న కంపెనీకి రూ.వందల కోట్ల కార్మిక బీమా బ్రోకరేజీ వ్యవహారాలు కట్టబెట్టడంపై ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చ జరుగుతున్నది.

ఎల్ఐసీని కాదని అనామక కంపెనీకి..కార్మికుల బీమా నిర్వహణ బాధ్యతలు చూసేందుకు ప్రభుత్వం ఓపెన్ టెండర్ విధానంలో బిడ్డింగ్‌లను ఆహ్వానించింది. ఈ క్రమంలో ట్రెయిల్ బ్లేజర్ కంపెనీ సలహాలు, సూచనలు తీసుకున్నది. దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీతో పాటు మరికొన్ని బీమా సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొన్నాయి. అయితే కార్మిక శాఖ అనూహ్యంగా ఎల్ఐసీ వంటి దిగ్గజాన్ని పక్కనబెట్టి కనీసం రూ. 2 కోట్ల మూలధనం కూడాలేని ‘క్రెడిట్ యాక్సెస్ లైఫ్ ఇన్సూరెన్స్’ అనే కంపెనీకి టెండర్ ఖరారు చేసింది. బెంగళూరు కేంద్రంగా నడిచే ఈ కంపెనీ 2019లో ప్రారంభమైంది. కేవలం 43 మంది ఉద్యోగులతో నడుస్తున్నది. 2024కు సంబంధించి కంపెనీ విడుదల చేసిన అధికారిక షార్ట్‌నోట్స్ ప్రకారం 2024–25 వార్షిక చెల్లింపులు రూ 2.80 కోట్లు మాత్రమే. కంపెనీ మూలధనం రూ.1.68 కోట్లుగా ప్రకటించింది.ఇంత చిన్న కంపెనీకి ట్రెయిల్ బ్లేజర్ బ్రోకర్ కంపెనీ ద్వారా ఒకేసారి రూ. 250 కోట్ల నగదును కార్మిక శాఖ బదిలీ చేసింది. మరో రూ.96.46 కోట్లను ముంబై కేంద్రంగా పని చేస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించింది. రెండు కంపెనీలకు కలిపి రూ.346 కోట్లను అప్పగించి 45 రోజులు దాటుతున్నా.. నియమ నిబంధనలు రూపొందించలేదని కార్మిక శాఖ వర్గాలు చెప్తున్నాయి. దీనిని బట్టి పెద్ద మొత్తంలో నిధులు దారిమళ్లినట్టు చర్చ జరుగుతున్నది. అంతేకాదు.. ఎల్ఐసీతోపాటు బిడ్డింగ్‌లో పాల్గొన్న కంపెనీల్లో ఏడు షెల్ కంపెనీలేనని, టెండర్ దక్కించుకోడానికే కొందరు పెద్దలు ఇలా చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ప్రీమియం చెల్లింపులో హడావుడి ఎందుకు?

కార్మిక సంక్షేమ బోర్డులో ప్రస్తుతం 14.93 లక్షల మంది కార్మికులు సభ్యులుగా ఉన్నారు. మరో 1.88 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సభ్యత్వం ఉన్నవారిలో దాదాపు 35 వేల మంది వరకు మరణించి ఉంటారని బోర్డు అంచనా వేస్తున్నది. కానీ కార్మిక శాఖ ఈ లెక్కలన్నింటినీ పట్టించుకోకుండా గంపగుత్తగా 15 లక్షల మంది కార్మికులకు ప్రీమియం చెల్లించింది. ఒక్కో కార్మికునికి రూ.2309.10 చొప్పున 15 లక్షల మందికి కలిపి మొత్తంగా రూ.346.36 కోట్ల ప్రీమియం చెల్లించింది. చనిపోయిన వారిని తీసేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలిస్తే ఈ భారం తగ్గేదని కార్మిక శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఇవేమీ చేయకుండా హడావుడిగా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### డబ్బులు తీసుకున్నాక కొర్రీలు.. అడిగితే దాడులు?

ప్రైవేట్ బీమా కంపెనీ 15 లక్షల మందికి సంబంధించిన రూ.346 కోట్ల ప్రీమియం డబ్బులు చేతిలో పడగానే ‘కటాఫ్ తేదీ’ అంటూ కొర్రీలు పెట్టిందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది జూలై 27 తర్వాత మరణించిన కార్మికులను మాత్రమే బీమా లబ్ధిదారులుగా గుర్తిస్తామనే నిబంధనను అమల్లోకి తెచ్చిందని చెప్తున్నారు. అంతకంటే ముందు చనిపోయిన కార్మికులు తమ పరిధిలోకి రారని, ఆయా లావాదేవీల విషయమై బోర్డునే సంప్రదించాలని మెలిక పెట్టినట్టు, ప్రభుత్వానికి ఆర్థిక నష్టం కలిగించేలా ఉన్న ఈ నిబంధనకు కూడా కార్మిక శాఖ అంగీకారం తెలిపినట్టు తెలిసింది. మరోవైపు ట్రెయిల్ బ్లేజర్ కంపెనీ కార్యకలాపాల కోసం కార్మిక శాఖ భవన్‌లోనే విశాలమైన గదిని కేటాయించారని సమాచారం.దానికి అద్దాల గోడలు ఏర్పాటు చేశారని చెప్తున్నారు. ప్రైవేట్ సంస్థకు ఇచ్చిన ఈ గదికి అద్దె వసూలు చేస్తారా? ఎంత మేరకు చేస్తారనేదానిపై అధికారుల వద్ద సమాధానం లేదు. ముఖ్యనేత కార్యాలయంలోని వ్యక్తుల కనుసన్నల్లో ఈ కంపెనీ నడుస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో నిబంధనలపై ప్రశ్నించి, ఎదురు తిరిగిన పాలసీదారులపై కంపెనీ ప్రతినిధులు దాడులకు పాల్పడుతున్నారని సమాచారం. పాలసీ చెల్లింపులపైనా కొర్రీలు పెడుతున్నారని తెలిసింది. ప్రభుత్వ పెద్దలు, కార్మిక శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ‘అంతకు మించి’ చెల్లింపులు ఎందుకు?..

నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను బీమా కంపెనీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం గతంలో పాలసీ తీసుకొచ్చింది. అయితే ఈ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ బోర్డుకు భారం కాకుండా ఉండాలనే నిబంధన కూడా పెట్టింది. బోర్డు నిబంధనల ప్రకారం గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీలో గరిష్ఠంగా రూ.180 కోట్లను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించవచ్చు. అంటే 15 లక్షల మందికి, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ చేయాలనుకుంటే, ప్రీమియం రూ.1,200 చొప్పున మొత్తం రూ.180 కోట్లు చెల్లించాలని బోర్డు నిబంధనలు చెప్తున్నాయి. పైగా కార్మికులకు సంక్షేమ బోర్డు చెల్లించిన నష్టపరిహారం ఎంతన్న లెక్కలను పరిశీలిస్తే, గత మూడేండ్లలో సగటున రూ.298 కోట్లకు మించి చెల్లింపులు లేనేలేవు. అది కూడా ప్రభుత్వం ద్వారానే ఈ చెల్లింపులు జరిగాయి. కానీ రేవంత్ ప్రభుత్వం మాత్రం అనామక ప్రైవేట్ కంపెనీలకు రూ.346కోట్ల నిధులు కట్టబెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిబంధనలకు మించి సుమారు రూ.70 కోట్ల మేర, గత చెల్లింపులకు మించి దాదాపు రూ.50 కోట్ల మేర బోర్డుపై ఆర్థిక భారం ఎందుకు మోపారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో భారీఎత్తున డబ్బు చేతులు మారినట్టు విమర్శలొస్తున్నాయి. అంతేకాదు.. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి కార్మిక సంక్షేమ బోర్డు కింద రూ.2,300 కోట్ల నిధి ఉన్నది. గడిచిన రెండేండ్లలోనే ఈ నిధి నుంచి రూ. వెయ్యి కోట్లు ఖర్చయినట్టు సమాచారం. అయితే, వాటిని దేనికోసం ఖర్చు చేశారో ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలింది.

## అన్నీతానై నడిపిన ప్రత్యేకాధికారి

కార్మిక బీమా సంక్షేమం నుంచి బోర్డు తప్పుకోవడం, ఆ బాధ్యతలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించడం, రెండు రోజుల్లోనే నిధులు మళ్లించడం వంటి ప్రక్రియలు మొత్తం ఢిల్లీ నుంచి వచ్చిన ఓ ప్రత్యేక అధికారి కనుసన్నల్లో జరిగినట్టు కార్మిక శాఖ ఉద్యోగులు చెప్తున్నారు. తాను ఢిల్లీలో పని చేసినప్పుడు పరిచయమైన వివిధ నగరాలకు చెందిన ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులతో ముందుగా మాట్లాడుకొన్న తర్వాతే అన్నీ తానై ఈ వ్యవహారాన్ని నెరిపినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## అసలు గోల్డ్ రేటు ఎందుకు పెరుగుతుంది, ఎందుకు తగ్గుతుంది..

దేశంలో పసిడి ధరలు మళ్లీ పంజుకున్నాయి. రెండు రోజుల క్రితం ఈ ధరలు తగ్గుతాయని భావించిన వారికి మాత్రం నిరాశ ఎదురైంది. అయితే అసలు ఈ ధరలు ఎందుకు తగ్గుతాయి, ఎందుకు పెరుగుతాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. మొన్నటికి మొన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాలపై సుంకాలు విధించారు. ఆ తర్వాత ఈ నిర్ణయాన్ని అనేక దేశాలు వ్యతిరేకించాయి. దీంతో అమెరికా, భారత్ సహా అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా భారీగా పడిపోయాయి. ఆ క్రమంలో డాలర్ విలువ బలపడుతుందని, గోల్డ్ ధరలు దాదాపు 50 వేల స్థాయికి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అన్నారు. కానీ తాజాగా మాత్రం బంగారం ధరలు మళ్లీ పుంజుకున్నాయి. పసిడి రేట్లు తగ్గుతాయని భావించిన సామాన్యులకు షాక్ తగిలింది. అయితే అసలు పసిడి రేట్లు ఎందుకు పెరుగుతాయి. ఎందుకు తగ్గుతాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

సురక్షితమైన పెట్టుబడిగా.. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభాలు, ప్రభుత్వాల అప్పులు, వడ్డీ రేట్లు, పెరిగిన ఖర్చుల వంటి పరిస్థితుల్లో గోల్డ్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకి 2008 ఆర్థిక సంక్షోభం సమయంలో ప్రపంచంలో అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు పడిపోవడంతో గోల్డ్ ధరలు అత్యధికంగా పెరిగాయి. ఇది గోల్డ్‌ను భద్రతగా భావించే పెట్టుబడిదారుల ఆశయాన్ని మరింత పెంచింది. అనిశ్చితి సమయంలో గోల్డ్ సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు.

వడ్డీ రేట్లు కూడా..గోల్డ్ ధరలు, వడ్డీ రేట్లపై ఆధారపడి కూడా మారుతుంటాయి. సాధారణంగా వడ్డీ రేట్లు పెరిగితే, గోల్డ్ ధరలు తగ్గుతాయి. వడ్డీ రేట్లలో పెరుగుదల జరిగితే, పెట్టుబడిదారులు ఇతర పెట్టుబడులపై దృష్టి పెట్టి, గోల్డ్‌పై పెట్టుబడులు తగ్గించాలని కోరుకుంటారు. ఆ క్రమంలో వడ్డీ రేట్లు తగ్గించినప్పుడు, గోల్డ్‌కి డిమాండ్ పెరుగుతుంది.

సాంప్రదాయ ఉత్సవాలు..బంగారంను ఎక్కువగా ఆదరించే దేశాలలో భారతదేశం కూడా ఒకటి. ఈ క్రమంలో అనేక మంది పసిడిని ఒక్కసారిగా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించినా కూడా గోల్డ్ ధరలు పెరుగుతాయి. ప్రధానంగా వివాహాలు, పండుగలు, సాంప్రదాయ ఉత్సవాల వంటి సమయాలు కూడా గోల్డ్ కొనుగోళ్లపై ప్రభావం చూపుతాయి. ప్రపంచంలో చోటుచేసుకునే రాజకీయ సంఘటనలు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి. దేశాల మధ్య యుద్ధాలు, విదేశీ సంబంధాల ఉద్రిక్తత సహా పలు అంశాలు గోల్డ్ ధరల మార్పులకు కారణమవుతాయి.

చెల్లింపుల మార్పులు..భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాల వంటి విపత్తులు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ విపత్తులు పలు దేశాల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. దీంతోపాటు గోల్డ్ ధరలు ప్రపంచ డాలర్‌తో అనుసంధానంగా మారుతుంటాయి. డాలర్ విలువ పెరిగితే, గోల్డ్ ధరలు తగ్గే అవకాశముంది. డాలర్ విలువ తగ్గితే, పసిడి ధరలు పెరుగుతాయి. డాలర్ జారీ చేస్తున్న దేశాల ప్యాకేజీలతో సంబంధాలు, జాతీయ చెల్లింపుల మార్పులు, ఇతర కారకాలు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి.

తగ్గుతుందన్నారు..కానీ ఏకంగా రూ.29,400 పెరిగిన పసిడి

మొన్నటి వరకు ధరలు తగ్గుతాయని భావించిన గోల్డ్ ప్రియులకు బ్యాడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే తాజాగా వీటి ధరలు భారీగా పెరిగాయి. ఎంతలా అంటే 100 గ్రాములకు ఏకంగా రూ.29,400 పెరిగింది. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

దేశంలో పసిడి ధరలు మరోసారి షాక్ ఇచ్చాయి. బంగారం ధర వరుసగా రెండోసారి గురువారం భారీగా పెరిగింది. ప్రధానంగా అమెరికా-చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా వీటి ధరలు పుంజుకున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఒకదానిపై మరొకటి సుంకాలను ప్రకటిస్తున్న నేపథ్యంలోనే బంగారం ధరలు పెరగడం విశేషం. ఈ క్రమంలో ఏప్రిల్ 10, 2025న హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.2,940 పెరిగి, రూ.93,380కి చేరింది. అంటే 100 గ్రాములకు ఏకంగా రూ.29,400 పెరిగింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.2,700 పెరిగింది, రూ.85,600కి చేరుకుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర కూడా వరుసగా రూ.2,210 పెరిగి, ప్రస్తుతం రూ.70,040 స్థాయికి చేరుకుంది.

కారణాలివేనా..ఈ బంగారం ధరల పెరుగుదల ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల విషయంలో వెనక్కి తగ్గడం సహా యుద్ధ పరిస్థితులు, ఎకానమీ మీద ప్రభావం చూపించాయి. దీంతో పసిడికి జాతీయ డిమాండ్ కూడా పెరిగింది. ఇలాంటి అంశాలు మార్కెట్ పరిస్థితులను ప్రభావితం చేయడంతో బంగారం ధరలు పైపైకి చేరాయి. ఈ క్రమంలో గత వారం పడిపోయిన ధరలను మళ్లీ పుంజుకునేలా చేశాయి. దీంతో సామాన్యులు ఇప్పుడు పసిడి కొనుగోలు చేయాలంటే ఆలోచించే పరిస్థితి ఏర్పడింది.

ఇంకా పెరుగుతాయా..వాణిజ్య యుద్ధంతో పాటు, భవిష్యత్ ఆర్థిక సంక్షోభంపై అనిశ్చితి కూడా బంగారం ధరలను ప్రభావితం చేసింది. రిస్క్ సెంటిమెంట్లు అంటే ఆర్థిక పరిస్థితులపై అనిశ్చితి, ఇన్వెస్టర్లను బంగారం లాంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తోంది. వడ్డీ రేట్ల అంచనాలు తగ్గడం, ద్రవ్యోల్బణం వంటి అంశాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేశాయి. భవిష్యత్‌లో అమెరికా, చైనా మధ్య సుదీర్ఘ వాణిజ్య యుద్ధం కొనసాగితే, బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

వెండి ధరలు కూడా.. హైదరాబాద్‌లో వెండి ధరలు కూడా ఈ రోజు భారీగా పెరిగాయి. వెండి ధర ఒక కిలోకు రూ.2,000 పెరిగి రూ.1,04,000 వద్ద ట్రేడవుతోంది. అలాగే, 100 గ్రాముల వెండి ధర రూ.200 పెరిగి రూ.10,400కి చేరుకుంది. ఇది బంగారం ధరల పెరుగుదలతోపాటు సమన్వయం అయ్యి, వెండి కూడా ఒక లాభం సాధించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా బంగారం సురక్షితమైన పెట్టుబడిగా మారింది, అందుకే ఇన్వెస్టర్లు బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

# బిజినెస్



## రూ.1000 పెట్టుబడి.. 10 ఏళ్లలో కోటీశ్వరులు..

అనేక మంది కూడా ఎలాగైనా కోటీశ్వరులు కావాలని భావిస్తుంటారు. కానీ తక్కువ మంది మాత్రమే ఆచరణలో పాటిస్తారు. మీరు తలుకుంటే రోజుకో వెయ్యి సేవ్ చేస్తే చాలు, ఈజీగా కోటీశ్వరులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అది ఎలా అనే విషయాలను చిన్న చిన్న ఉద్యోగాలు చేసే అనేక మంది కూడా కోటీశ్వరులు కావాలని భావిస్తుంటారు. కానీ వారు కష్టపడి శ్రమిస్తూ, వచ్చే జీతాన్ని ఇంటి కిరాయి సహా పలు రకాల ఈఎంఐల కోసం కట్టేస్తూ మిగిలిన మొత్తంతో సాధారణం జీవనం గడిపేస్తారు. ప్రతి నెలలో కూడా మిగిలిన మొత్తాన్ని సేవ్ చేయాలని భావిస్తుంటారు. కానీ అది కుదరకపోగా వచ్చే ఆకస్మిక ఖర్చుల కారణంగా మరికొంత మంది అప్పులు చేస్తుంటారు. అయితే ఈ కష్టాలు వారిని కోటీశ్వరులుగా మార్చేందుకు ఇబ్బందులను సృష్టిస్తుంటాయి.

ప్రభుత్వ స్కీంల ద్వారా.. కానీ ప్రతి నెలలో కూడా జీతం వచ్చిన తర్వాత లేదా ప్రతి రోజు కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా సేవ్ చేస్తే ఈజీగా కోటీశ్వరులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అది ఎలా సాధ్యం, నెలకు ఎంత కట్టాలి, ఎన్నేళ్లు కట్టాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. అయితే తక్కువ కాలంలో అంటే 10 ఏళ్లలో కోటీశ్వరులు కావాలంటే సాధారణ ప్రభుత్వ స్కీంల ద్వారా సాధ్యం కాదని చెప్పవచ్చు. దీనికి ఉన్న మార్గాలలో సిప్ లేదా స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్ మెంట్ ఉన్నాయి. వీటిలో సిప్ విధానంలో రిస్క్ తక్కువ, కాబట్టి దీనిలో క్రమం తప్పకుండా సేవింగ్ చేస్తే మీరు మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ఇలా చేస్తే కోటి రూపాయలు.. ఈ క్రమంలో మీరు రోజుకు వెయ్యి రూపాయలు సేవ్ చేసి, సిప్ విధానంలో పెట్టుబడులు చేస్తే 10 ఏళ్లలో కోటీశ్వరులు కావచ్చు. ఈ నేపథ్యంలో రోజుకు 1100 అంటే, నెలకు రూ. 33 వేలు ఇన్వెస్ట్ చేయాలి. ఇలా మీరు క్రమం తప్పకుండా 10 సంవత్సరాలలో రూ. 39,60,000 లక్షలు పెట్టుబడి చేయాల్సి ఉంటుంది. కానీ మీకు ఆ తర్వాత రూ. 1,01,99,642 లభిస్తాయి. అంటే మీకు వడ్డీ రూపంలోనే రూ. 62,39,642 లక్షలు లభిస్తాయి.

రాబడి రేటు.. ఇక్కడ మీరు పెట్టుబడి చేసిన మొత్తంపై సంవత్సరానికి సగటున 18 శాతం రాబడిని పొందినట్లయితే, మీరు పదేళ్లలో కోటి రూపాయలు దక్కించుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో సంవత్సరానికి సగటున 12-21% రాబడిని ఇచ్చే అనేక మ్యూచువల్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి. అయితే, రాబడి రేటు అనేది హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందువల్ల మెచ్యూరిటీ మొత్తం పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.గమనిక: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం సాధారణ గణన మాత్రమే, పెట్టుబడి సలహా కాదు. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు మార్కెట్ పరిస్థితులకు లోబడి ఉంటాయి. మీకు పెట్టుబడి చేయాలని ఆసక్తి ఉంటే నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## హెల్తీ డ్రింక్‌తో 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



ఈ వేసవిలో అల్లం, పసుపుతో కలిపి తయారుచేసిన హెల్తీ డ్రింక్ తాగితే 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

సమ్మర్‌లో హైడ్రేషన్ కోసం చాలా మంది రకరకాల పానీయాలు తీసుకుంటారు. అయితే, మనం తీసుకునే పానీయాలు కేవలం హైడ్రేషన్ కోసం మాత్రమే కాకుండా మనకు రోగనిరోధక శక్తిని పెంచేలా సహాయపడే పోషకాలను కలిగి ఉండాలి. ఈ వేసవిలో అల్లం, పసుపుతో కలిపి తయారుచేసిన హెల్తీ డ్రింక్ తాగితే 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

1. రోగనిరోధక శక్తి..వేసవి కాలం వేడిని మాత్రమే కాకుండా ఇన్ఫెక్షన్లు, కాలానుగుణ ఫ్లూ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. పసుపు, అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు అనారోగ్యాలకు చెక్ పెడతాయి. ఈ రెండు సహజంగా రోగనిరోధక శక్తిని పెంచేలా పనిచేస్తాయి. మీ శరీరం ఇన్ఫెక్షన్లను నిరోధించడంలో అల్లం, పసుపు నీరు ఎంతగానో సహాయపడుతుంది.
2. జీర్ణక్రియ..వేసవిలోట అల్లం, పసుపుతో కలిపిన హెల్తీ డ్రింక్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. పసుపు పేగులోని మంటను తగ్గిస్తుంది. ఉదయం పూట అల్లం, పసుపు నీరు తాగితే ఉబ్బరం తగ్గిపోవడంతో పాటు పేగు ఆరోగ్యంగా ఉంటుంది.
3. సహజ డిటాక్సిఫైయర్..వేడి వాతావరణం తరచుగా శరీరంలో అలసట, టాక్సిన్ పేరుకుపోవడానికి దారితీస్తుంది. అల్లం, పసుపు నీరు కాలేయ పనితీరుకు సహాయపడుతాయి. వాటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు రక్తాన్ని శుభ్రపరచడానికి, చర్మంను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది .
4. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది..వేసవిలో చాలా మంది ఎక్కువగా కీళ్ల నొప్పులు, వాపు సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి అల్లం, పసుపుతో కలిపి చేసిన హెల్తీ డ్రింక్ ఎంతగానో సహాయపడుతుంది. ఈ పానీయం వాపును తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నొప్పిని కూడా త్వరగా తగ్గిస్తుంది.
5. చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది..డీహైడ్రేషన్, వేడి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అల్లం, పసుపు నీరు ముఖంపై ఉన్న మొటిమలను తగ్గించడం మాత్రం కాకుండా, సూర్యరశ్మి వల్ల కలిగే నష్టాన్ని కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా, చర్మానికి లోపలి నుండి సహజమైన మెరుపును ఇస్తుంది.

## బీపీ, షుగర్ ఉన్నవాళ్లు లెమన్ గ్రాస్ టీ తాగవచ్చా..



పాలతో తయారుచేసే సాధారణ టీ, గ్రీన్ టీల కంటే నిమ్మ గడ్డితో చేసే టీని సహజ హెర్బల్ పానీయంగా పరిగణిస్తారు ఆరోగ్య నిపుణులు. కెఫీన్ లేని లెమన్ గ్రాస్ టీ తాగితే లెక్కలేనన్ని ఉపయోగాలు. మరి, బీపీ లేదా షుగర్ ఉన్నవారికి ఈ టీ తాగితే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి. తాగొచ్చా.. తాగకూడదా..ఈ రోజుల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి శ్రద్ధ తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. తినే, తాగే ప్రతి పదార్థం గురించి అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పే టిప్స్ ఆచరణలో పెడుతున్నారు. అలా ఈ మధ్య ఫుడ్ అండ్ హెల్త్ వ్లోగర్స్ వల్ల లెమన్ గ్రాస్ టీ బాగా ట్రెండ్ అయింది. కెఫీన్ అసలే లేని ఈ హెర్బల్ టీ వల్ల బరువు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుందనేది వాస్తవమే. అయినప్పటికీ నిమ్మగడ్డితో చేసిన టీ అందరికీ ఇది సురక్షితమా.. కాదా.. అని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

నిమ్మగడ్డి టీ ఉపయోగాలు.. వేగంగా బరువు తగ్గేందుకు, జీర్ణక్రియ మెరుగుపర్చేందుకు లెమన్ గ్రాస్ టీలోని ఔషధ గుణాలు ఎంతో ఉపయోగపడుతాయి. ఇది తాగిన వెంటనే ఉత్సాహం వస్తుంది. డీ హైడ్రేషన్ సమస్య తొలగిపోతుంది. ఒత్తిడి తగ్గిపోయి హుషారుగా ఉంటారు. నిమ్మగడ్డిలోని విటమిన్ రోగనిరోగధశక్తిని పెంచి ఏ వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. టిటాక్సిఫైయింగ్ గుణాల వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడి కాంతివంతంగా కనిపిస్తారు.

లెమన్ గ్రాస్ టీ అందరికీ సరిపడకపోవచ్చు. అది తెలియక సోషల్ మీడియాలో చూసి ఆలోచించకుండానే లెమన్ గ్రాస్ టీ తాగడం ప్రారంభిస్తే అది ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. ముఖ్యంగా ఈ వ్యక్తులు దీన్ని తాగకూడదు.

1. ప్రెగ్నెన్సీ.. గర్భిణీ స్త్రీలు లెమన్ గ్రాస్ టీ తాగితే గర్భాశయ సంకోచించి హానికరం కావచ్చు. రక్తపోటులో మార్పులు రావచ్చు. కాబట్టి, గర్భిణీ స్త్రీలు నిమ్మకాయ టీని నివారించాలి లేదా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే దానిని తీసుకోవాలి. అలాగే పిల్లలకు పాలిచ్చే స్త్రీలు కూడా ఈ టీ తాగకూడదు.
2. తక్కువ రక్తపోటు.. లెమన్‌గ్రాస్ టీ తాగితే శరీరంలోని మలినాలు మూత్ర విసర్జన ద్వారా తొలగిపోతాయి. ఇది శరీరం నుంచి అదనపు నీరు, సోడియంను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కానీ, ఈ టీ దయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. ఎందుకంటే ఇది రక్తపోటును మరింత తగ్గిస్తుంది. బలహీనత, తల తిరగడం, మూర్ఛ వంటి సమస్యలను కలిగిస్తుంది.
3. కిడ్నీ, కాలేయ సమస్యలు ఉన్నవారు.. లెమన్‌గ్రాస్ టీ శరీరాన్ని డీటాక్సిఫైయింగ్ చేయడంలో సహాయపడుతుంది. అప్పటికే మూత్రపిండాలు లేదా కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవారికి మాత్రంఇది హానికరం.
4. మెడిసిన్స్.. ఏవైనా వ్యాధులకు మందులు వాడుతున్నట్లయితే నిమ్మగడ్డితో చేసిన టీ తాగకపోవడమే మంచిది. ముఖ్యంగా మీరు మధుమేహం, రక్తపోటు, రక్తం పలుచబరిచే మందులు లేదా మూత్రపిండాలకు సంబంధించిన మందులు తీసుకుంటుంటే.. అది వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు లేదా పెంచవచ్చు. కాబట్టి, వైద్యుడి సలహా లేకుండా దీనిని తీసుకోకూడదు. 5. అలెర్జీలు..కొంతమందికి నిమ్మగడ్డి అలెర్జీ కావచ్చు. చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా మరేదైనా అలెర్జీ సమస్యలు ఎదురైతే వెంటనే ఈ టీ తీసుకోవడం మానేయండి.

## ఆహార పదార్థాలను ఉప్పుతో కలిపి తింటే డేంజర్..



మన రోజువారీ ఆహారంలో వివిధ రకాల ఆహారాలు ఉంటాయి. అయితే, ఈ ఆహార పదార్థాలను ఉప్పుతో తింటే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..ఉప్పు లేకుండా ఏ ఆహారం తినలేం. అది లేకుండా ఏ వంట చేసినా దాని రుచి అసంపూర్ణంగా ఉంటుంది. అలా అని అన్ని ఆహారాలలో ఉప్పు వేసుకోవడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి హానికరం అని అంటున్నారు. కొన్ని ఆహార పదార్థాలను ఉప్పుతో కలిపి తింటే మన ఆరోగ్యానికి ప్రాణాంతకం అని చెబుతున్నారు. అయితే, వేటిని ఉప్పుతో కలిపి తినడం మంచిది కాదో ఇప్పుడు తెలుసుకుందాం..

పెరుగు..ఆయుర్వేదం ప్రకారం, పెరుగును ఉప్పుతో తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇంట్లో తయారుచేసిన పెరుగులో సహజ ఉప్పు ఉంటుంది. పెరుగులో ఉప్పును కలిపి తినడం వల్ల ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా చనిపోతుంది. అంతేకాకుండా, ఉప్పు రక్తపోటును కూడా పెంచుతుంది. కాబట్టి, పెరుగును తినేటప్పుడు ఉప్పును వేసుకోకపోవడం ఆరోగ్యానికి మంచిది.రసం..చాలా మంది రసంలో రుచిని పెంచడానికి ఉప్పు వేస్తారు. అయితే, ఉప్పు రసంలోని పోషకాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. రసంలో మనం ఉప్పు వేస్తే దానిలోని పోషకాలు శరీరానికి అందవు. మనం రసంలో ఉప్పు కలపడం వల్ల ఉప్పు పరిమాణం పెరుగుతుంది. కాబట్టి, కూరగాయల రసాలు లేదా పండ్ల రసాలను తీసుకునేటప్పుడు ఉప్పు లేకుండా తీసుకోండి.ఫ్రూట్ సలాడ్..మీరు పండ్ల రసంలో ఉప్పు వేసుకోవడం లేదా ఉప్పు కలిపిన పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఉప్పు కలిపిన పండ్లు నీటి నిలుపుదల సమస్యలను కలిగిస్తాయి. ఇది శరీరంలో వాపుకు కారణమవుతుంది. ఈ కారణంగా రక్తపోటు, మూత్రపిండాల సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

# మున్సిపల్ సిబ్బంది ఎవరైనా అక్రమవాసులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

**-మున్సిపల్ సిబ్బందిపై కావాలని కొంతమంది తప్పుడు ఆరోపణలు**
**-ప్రజలకు ఏ అవసరం వచ్చినా ముందు ఉండేది మున్సిపల్ సిబ్బంది మాత్రమే.**
**-మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్మహేష్.**
**అక్షరం దిన పత్రికలో ప్రచురించిన వార్త పై స్పందించిన మున్సిపల్ అధికారులు.**






**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, కానీ కొంతమంది వ్యాపారస్తులు కావాలని మా సిబ్బందిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, పుర పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా కానీ ముందు వరుసలో ఉండేది మున్సిపల్ సిబ్బంది అని మునిసిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ పి.మహేష్ అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పాలకవర్గం పదవి కాలం పూర్తి అయినప్పటి నుండి కమిషనర్ ప్రతి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఎవరు కూడా మున్సిపల్ చట్టాలకు లోబడి పని చేయాలని సూచిస్తున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు, డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సౌకర్యం, తడి పొడి చెత్త సేకరణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నారని అన్నారు. మున్సిపల్ చట్ట ప్రకారం పన్నులవాసులు చేస్తున్నామని వ్యాపారం చేసే వ్యాపారస్తుల నుండి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మున్సిపల్ చట్టం ప్రకారమే తీసుకుంటున్నామని కావాలని కొంతమంది మున్సిపల్ సిబ్బంది పైన అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసి ఫీజుల నుండి తప్పించుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఇబ్బంది పెట్టే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఉన్నారు. అక్షరం దినపత్రికలో వచ్చిన పైసా వసూల్ వార్త పైన ఉన్నత అధికారుల సూచనల మేరకు ఎంక్వయిరీ చేసి అలాంటి పొరపాటు ఎక్కడ అయినా జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్కడ కూడా రసీదు లేకుండా ఫీజులు వసూలు చేయలేదని మహేష్ తెలిపారు.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి**
**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ -:**

అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ%-% వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జిపి బిల్డింగ్స్ పూర్తి**
**సాచురేషన్ పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన**
**జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ -:**

జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలంలో మంజూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 80 శాతం పూర్తయిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హాస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇ లు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మున్సిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ -:**

రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్ ను సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.

**భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ -**

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్ ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఘనంగా సన్మానించారు. జిల్లా పర్యటనకు వచ్చిన కార్పొరేషన్ చైర్మన్ ప్రితమ్ సుజాతనగర్ లోని నాగా సీతారాములు ఇంట్లో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ప్రితమ్ ను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రీతమ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు.

ఈ కార్యక్రమములో ఎస్ సీ సెల్ రాష్ట్ర కన్వీనర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పతి కుమార్,ఖమ్మం జిల్లా ఎస్ సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య,మరియు
ఎస్ సీ సెల్ నాయకులు గద్దల రమేష్ తదతరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీగా భాద్యతలు స్వీకరించిన బి.అశోక్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 11/అక్షరం న్యూస్ -:**

ఇటీవల డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ గురువారం జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీగా భాద్యతలు స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని కొత్తగూడెం లోని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని

వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన



చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# నేపాల్ ఆందోళనలతో ఖైదీల పరార్

### పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు



ఖాట్మండ్,సెప్టెంబర్11:నేపాల్ లో జెన్-జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు- తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు- వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు- స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు- తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్

సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు- ఎస్‌ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్‌ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు-కు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్-జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు

బెంగలూరు,సెప్టెంబర్11: ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు- తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు-, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి

కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు- కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం



వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

## దాడులను సమర్థించుకున్న నెతన్యాహు

టెల్ అవీవ్,సెప్టెంబర్11: హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ- అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

### రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు

### హాజరుకానున్న మోడీ తదితరులు

### మహా గవర్నర్‌గా రాజీనామా..

### గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,సెప్టెంబర్11: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు.

ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్‌ఎస్, బీజేడీ, ఎస్‌ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.

మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని



జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళు తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరపున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

## జ్ఞాన సముపార్జన ముఖ్యం !

తిరుమల,సెప్టెంబర్11: మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించాలనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపార్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను

నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

### పదిమంది మావోల మృతి

ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు- చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ- సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి

ఆరోపణలున్నాయి.మృతదేహాలతోపాటు- పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

## అమెరికాలో మృతి చెందిన యువకుడి మృతదేహం రాక

: అమెరికాలో స్విమ్మింగ్ పూల్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన బాపట్ల జిల్లా మార్టూరు చౌదరి కాలనీకి చెందిన గ్రానైట్ వ్యాపారి పాటిబండ్ల వేణు బాబు కుమారుడు లోకేష్ (27) మృతదేహం గురువారం మార్టూరుకుచేరుకుంది. ఉన్నత చదువుల కోసం డల్లాస్ వెళ్లి అక్కడే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్న లోకేష్ అమెరికా కాలం మానప్రకారం గత గురువారం మృతి చెందిన సంగతి తెలిసిందే. అమెరికా ప్రభుత్వ లాంఛనాలు పూర్తి చేసుకొని లోకేష్ మృతదేహం గురువారం మార్టూరు చేరుకుంది. మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు రోధించిన తీరు చూపరులను కలచివేసింది.

# హార్దిక్ పాండ్యాతో పోల్చడాన్ని ఖండించిన శివమ్ దూబే

ల్‌రౌండర్ శివమ్ దూబే తాను హార్దిక్ పాండ్యాతో తనను పోల్చుకోవడం సరికాదని చెప్పాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ తనకు అన్నయ్య లాంటివాడని, అతడి నుంచి నిరంతరం నేర్చుకుంటున్నానని తెలిపాడు. బుధవారం, సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈకి వ్యతిరేకంగా జరిగిన ఆసియా కప్ 2025 గ్రూప్ ఎ మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ తర్వాత దూబే మీడియాతో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ కేవలం నాలుగు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. దీంతో భారత జట్టు కేవలం 13.1 ఓవర్లలో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. భారత జట్టు ఇద్దరు మీడియం-పేస్ ఆల్‌రౌండర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంచింది. జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. మిగిలిన బౌలింగ్‌కు శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఉన్నారు. శివమ్ దూబే కేవలం రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దూబే మాట్లాడుతూ, "హార్దిక్ నుండి నేను నేర్చుకుంటూ ఉంటాను. అతను నాకు అన్నయ్య లాంటివాడు. ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో అతని అనుభవం చాలా ఎక్కువ. అతని నుండి నేను ఎంత నేర్చుకోగలిగితే అంత నేర్చుకోవాలని అనుకుంటున్నాను. నేను ఎప్పుడూ నన్ను అతనితో పోల్చుకోవాలనుకోలేదు" అని చెప్పాడు. దూబే, హార్దిక్ ఇద్దరూ పేస్-బౌలింగ్ ఆల్‌రౌండర్లు. అయితే, భారత జట్టు వారిని వేర్వేరు పాత్రల కోసం ఉపయోగిస్తోంది. ఇద్దరూ 2024లో టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఉన్నారు. హార్దిక్ టీమిండియా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో ఒక ముఖ్య ఆటగాడిగా స్థిరపడ్డాడు. కానీ, దూబే ఇంకా తనకి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దూబే ఏడు మ్యాచ్‌లలో బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు తీశాడు. గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి గుర్తు చేసుకుంటూ దూబే.. "కెప్టెన్, కోచ్ నాకు బౌలింగ్ చేస్తానని ముందే చెప్పారు. మాకు నీపై నమ్మకం ఉందని వారు అన్నారు. నా బౌలింగ్ కోచ్ నాకు చాలా విషయాల్లో సహాయం చేశారు. అవకాశం వచ్చినప్పుడు బౌలింగ్ చేసేందుకు నేను రెడీ అవుతున్నాను. ఈ రోజు నా ప్రదర్శన దాని రిజల్ట్" అని అన్నాడు. మోర్కెల్‌తో తన సంభాషణల గురించి దూబే చెబుతూ.. "ఇంగ్లాండ్ సిరీస్‌లో, అతను నాకు కొన్ని ముఖ్యమైన చిట్కాలను అందించాడు. అతను క్రీజ్‌ను ఉపయోగించుకుని, స్టంప్స్‌కు దూరంగా బౌలింగ్ చేయమని చెప్పాడు. అతను నా స్లో బంతులను మెరుగుపరుచుకోవడానికి సలహా ఇచ్చాడు. నేను



చాలా కాలం నుండి దానిపై వర్క్ చేస్తున్నాను. అతను నా రన్-అప్‌ను కూడా అడ్జస్ట్ చేయడానికి సహాయం చేశాడు. ఈ మార్పుల వల్ల నేను బాగా బౌలింగ్ చేయగలుగుతున్నాను." అంటూ చెప్పుకొచ్చాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ తెలివిగా దూబేకు బౌలింగ్ అవకాశం ఇచ్చాడు. ఇది రాబోయే కఠినమైన మ్యాచ్‌లకు సిద్ధం కావడానికి భారత్‌కు సహాయపడింది. దూబే ప్రదర్శన జట్టు మేనేజ్‌మెంట్‌కు బౌలింగ్ కాంబినేషన్‌లో మరింత సౌలభ్యం ఇచ్చింది. ఆదివారం (సెప్టెంబర్ 14)న భారత జట్టు తన దాయాది పాకిస్తాన్‌తో దుబాయ్‌లో తలపడనుంది. ఈ హై-ఓక్టేన్ మ్యాచ్‌లో కూడా దూబే తన ఫామ్‌ను కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్

## కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు

విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు కురిపించాడు. పరిస్థితులతో సంబంధం లేకుండా చెలరేగడమే అభిషేక్ శర్మ శైలి అని కొనియాడాడు. ఈ కారణంతోనే అతను వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా నిలిచాడని తెలిపాడు. ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మ(16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30), శుభ్‌మన్ గిల్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 93 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. అభిషేక్ శర్మ అప్రోచ్‌ను ప్రశంసించాడు. పిచ్ కండిషన్స్ గురించి తెలుసుకునేందుకే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'పిచ్ ఎలా ఉందో చూడాలనుకున్నాం. అందుకే టాస్ గెలవగానే బౌలింగ్ ఎంచుకున్నా. రెండో ఇన్నింగ్స్‌లో కూడా వికెట్ అలానే ఉంది. మా కుర్రాళ్లు సమష్టి ప్రదర్శన కనబర్చారు. మైదానంలో మేం మంచి వైఖరితో పాటు శక్తితో ఆడాలనుకున్నాం. అదే మాకు లభించింది. మా జట్టులో చాలా మంది ఆటగాళ్లు ఇటీవల ఛాంపియన్ ట్రోఫీలో ఇక్కడ ఆడారు. పిచ్ బాగానే ఉంది. కానీ కాస్త నెమ్మదిగా ఉంది. స్పిన్నర్ల ప్రభావం ఉంటుంది. ఇక్కడ ఇప్పుడు చాలా వేడిగా ఉంది. కుల్దీప్ యాదవ్ బాగా బౌలింగ్ చేశాడు. హార్దిక్, శివమ్ దూబే, బుమ్రా సహకారం అందించారు. అభిషేక్ శర్మ ప్రస్తుతం వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్. అందుకు కారణం ఇదే. అతను తన విధ్వంసకర బ్యాటింగ్‌తో జట్టుకు టోన్ సెట్ చేస్తాడు. మేం 200 పరుగులు చేయాల్సి ఉన్నా.. 50 పరుగులు లక్ష్యాన్ని ఛేధించాల్సి ఉన్నా అతని అప్రోచ్ మాత్రం మారదు. ఈ రోజు అతను అద్భుతంగా ఆడాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్ కోసం మా ఆటగాళ్లంతా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 13 ఓవర్లలో 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలిషన్ షరఫు(17



బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22), కెప్టెన్ ముహమ్మద్ వసీం(22 బంతుల్లో 3 ఫోర్లతో 19) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత వెరటన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4/7), పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే(3/3) అద్భుత బౌలింగ్‌తో యూఏఈ పతనాన్ని శాసించారు. జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 4.3 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 60 పరుగులు విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30), శుభ్‌మన్ గిల్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(2 బంతుల్లో సిక్స్‌తో 7 నాటౌట్) మెరుపులు మెరిపించారు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్దిఖి ఒక వికెట్ తీసాడు.

# మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అంపైర్లంతా మగువలే!

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి మహిళలతో కూడిన పూర్తి స్థాయి అంపైర్ ప్యానెల్, మ్యాచ్ అఫిషియన్స్ జాబితాను ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరిగే ఈ టోర్నీలో షాండర్ ఫ్రిట్జ్, ట్రూడీ ఆండర్సన్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు.ఎంతో అనుభవం కలిగిన క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌లు 14 మంది సభ్యులతో కూడిన అంపైర్స్ ప్యానెల్‌లో ఉన్నారు. గత రెండు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లు, 2022లో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పూర్తిగా మహిళా అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికి 13 ఏళ్ల మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో మాత్రం ఇదే తొలిసారి. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రశంసించాడు. ఈ నిర్ణయం మహిళల క్రికెట్‌ను మరింత ప్రోత్సహిస్తుందని, మరింత మంది మహిళలు ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంటారని చెప్పారు. 'మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఓ సంచన నిర్ణయం. ఇది మహిళల క్రికెట్ మరింత అభివృద్ధి చెందేలా చేస్తుంది. పూర్తిగా మహిళా మ్యాచ్ అధికారుల ప్యానెల్‌ను ప్రకటించడం ఓ రికార్డ్ మాత్రమే కాదు. క్రికెట్‌లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఐసీసీ చేస్తున్న కృషికి ప్రతిబింబం ఇది.'అని జై షా తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే 8 జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంక మధ్య సెప్టెంబర్ 30న గౌహతి వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది.

అంపైర్లు: లారెన్ ఏజెన్‌బాగ్, కాండస్ లా బోర్డే, కిమ్ కాటన్, సారా దంబనేవానా, షాతిరా జాకిర్ జెసీ, కెర్రిన్ క్లాస్టే, జననీ ఎన్, నిమలి పెరీరా, క్లైర్ పోలోసాక్, వ్రిందా రాఠీ, స్యూ రెడ్‌ఫెర్న్, ఎలోయిస్ షెరిడాన్, గాయత్రి వేణుగోపాలన్, జాక్వెలిన్ విలియమ్స్

మ్యాచ్ రిఫరీలు: ట్రూడీ ఆండర్సన్, షాంద్రే ఫ్రిట్జ్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా



# ఇండియా, పాక్ మ్యాచ్ కు అమ్ముడు పోని టికెట్లు

ఏ క్రీడలో అయినా కానీ, ఇండియా, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే ఆ లెవలే వేరు. ఇక క్రికెట్ విషయానికొస్తే ఈ రెండు జట్ల మధ్య పోరు గురించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఎదురు చూస్తుంటారు. గత పదేళ్లుగా ఇరు దేశాల మధ్య బైలేటరల్ సిరీస్ లేకపోవడంతో ఐసీసీ లేదా ఏసీసీ నిర్వహించే టోర్నీల్లో మాత్రమే ఇరుజట్లు పాల్గొంటున్నాయి. అయినప్పటికీ, టికెట్లు మాత్రం హాట్ కేకుల్లాగా అమ్ముడు పోతున్నాయి. అయితే ఫర్ ద ఫస్ట్ టైమ్.. దుబాయ్ లో జరుగుతున్న ఆసియా కప్ లో మాత్రం సీన్ రివర్స్ అయినట్లు తెలుస్తోంది. మ్యాచ్ కు ఇంకా నాలుగు రోజుల మాత్రమే సమయం ఉన్నప్పటికీ, ఇప్పటికీ చాలా టికెట్లు అమ్ముడు పోలేదని తెలుస్తోంది. తాజా పరిణామం క్రికెట్ ప్రపంచాన్ని ఉలిక్కి పడేలా చేసింది. అయితే దీనికి గల కారణాలున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధిక టికెట్ ధరలు, కాంబో ఆఫర్లతోనే దాయాదుల మధ్య పోరుకు అభిమానుల నుంచి స్పందన అంతంతమాత్రం ఉందని తెలుస్తోంది. టికెటింగ్ సైట్లన గమనించినట్లయితే వీఐపీ సూట్ టికెట్ (ఇద్దరికి) ధరలను ఏకంగా రూ.2.5 లక్షలుగా కోట్ చేశారు. అయితే ఈ టికెట్ తోపాటు సౌకర్యవంతమైన సీటింగ్, అన్లిమిటెడ్ ఫుడ్, పార్కింగ్ పాస్, వీఐపీ క్లబ్/ లాంజ్ యాక్సెస్, ప్రైవేట్ ఎంట్రన్స్, సెపరేట్ రెస్ట్ రూమ్ తదితర సౌకర్యాలను కాంబో రూపంలో అందించారు. అయితే టికెట్ రేట్ ను భారీ గా పెట్టడంతో చాలామంది వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. వీఐపీ గ్యాలరీతోపాటు మిగతా కేటగిరీల టికెట్ల ధరలు కూడా భారీగా ఉన్నాయి. ఇక రాయల్ బాక్స్ టికెట్ల ఖరీదు (ఇద్దరికీ) రూ. 2.3 లక్షలు, స్కై బాక్స్ టికెట్ల ధర రూ.1.6 లక్షలుగా నిర్ణయించారు. ఇక ప్లాటినం లెవల్ టికెట్ల ధరలను భారీగా అంటే రూ.75వేలకుపైగా నిర్ణయించారు. ఇక కనీస ధరను రూ.10 వేలుగా నిర్ణయించడంతో క్రికెట్ ప్రేమికుల కళ్లు తిరుగుతున్నాయి. దీంతోనే ఆ క్రేజీ మ్యాచ్ కు ఆదరణ కాస్త తగ్గిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా దాయాదుల మధ్య పోరును ఎన్ క్యాష్ చేసుకుందామని భావించిన నిర్వాహకులకు తాజా పరిణామం గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లుగా మారిందని విమర్శకులు చురకలు అంటిస్తున్నారు. ఇక ఆసియాకప్ లో భారత్ గ్రాండ్ గా ఎంట్రీ ఇచ్చింది. బుధవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య యూఏఈని 57 పరుగులకే పరిమితం చేసి, తమపై లోయెస్ట్ స్కోరు చేసిన చెత్త రికార్డును ఆ జట్టుకు టీమిండియా బహుకరించింది. అలాగే టార్గెట్ ను 4.3 ఓవర్లలో 60/1 తో ఛేజ్ చేసి, సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఏకంగా 93 బంతులు మిగిలి ఉండగానే టీమిండియా ఈ విజయాన్ని సొంతం చేసుకోవడం విశేషం. నాలుగు వికెట్లతో సత్తా చాటిన భారత్ కు చెందిన చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కడం విశేషం.

# సూర్యకుమార్ యాదవ్ పై నెటిజన్లు ప్రశంసలు



ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిర్ణయాలు, ఆటతీరుపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శభాష్ సూరీడు%"% మాట నిలబెట్టుకున్నావ్ అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కొడియాడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే గత ఏడాది టీమిండియా తరఫున అద్భుత ప్రదర్శన చేసినా, శుభ్‌మన్ గిల్ తిరిగి వైస్ కెప్టెన్‌గా జట్టులో చేరడంతో సంజూ స్థానంపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ, పది ఇన్నింగ్స్‌లలో మూడు శతకాలతో తన సత్తా చాటాడు. కానీ గిల్ రాకతో సంజూ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కుతుందా లేదా అన్న ప్రశ్న అభిమానులను కలవరపెట్టింది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే లాంటి సీనియర్ ఆటగాళ్లు ఉండగా, ఫినిషర్‌గా జితేష్ శర్మకు మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావించారు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించడం అతనికి అదనపు బలం ఇచ్చింది. దీంతో సంజూ మరోసారి బెంచ్‌కే పరిమితమవుతాడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే మీడియా అడిగిన ప్రశ్నకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. సంజూ శాంసన్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతనికి తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. అలాగే తుది జట్టు ఎంపికలో న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని హింట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే, యూఏఈతో తొలి మ్యాచ్‌లో సంజూని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ద్వారా సూర్య తన మాట నిలబెట్టుకున్నాడు. దీంతో నెటిజన్లు సూర్యను సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. కెప్టెన్ కూల్, సంజూపై నమ్మకం చూపిన నిజమైన నాయకుడు అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొందరు అభిమానులు, శుభ్‌మన్ గిల్ కోసం సంజూకు అన్యాయం చేయకూడదని సూచిస్తున్నారు. సంజూను ఓపెనర్‌గా కొనసాగిస్తేనే అతని ఆటతీరు మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

# భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా?




ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు. గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది. పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం "మ్యాచ్‌ను ఆపకూడదు" అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది.

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు, ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.

## ప్రాక్టీస్ సెషన్‌కు సల్మాన్ అలీ అఘా దూరం

### భారత్‌తో మ్యాచ్.. పాకిస్థాన్‌కు బిగ్ షాక్

ఆసియా కప్ 2025 సీజన్‌లో భాగంగా భారత్‌తో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సల్మాన్ అలీ అఘా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. బుధవారం జరిగిన పాకిస్థాన్ ప్రాక్టీస్ సెషన్‌కు సల్మాన్ అలీ అఘా దూరంగా ఉన్నాడు. అతను మెడ నొప్పితో బాధపడుతున్నట్లు పాకిస్థాన్ మీడియా పేర్కొంది. జట్టుతో కలిసి దుబాయ్‌లోని ఐసీసీ క్రికెట్ అకాడమీకి వచ్చినప్పటికీ.. మెడకు బ్యాండేజ్ వేసుకొని కనిపించాడు. దాంతో అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు మొదలయ్యాయి. ప్రాక్టీస్ సెషన్‌కు సల్మాన్ అలీ అఘా దూరంగా ఉన్నాడని, అతని సహచరులు మాత్రం వార్మప్, స్ట్రెచింగ్ డ్రిల్స్‌తో పాటు ఫుట్‌బాల్ ఆడారని పాకిస్థాన్‌కు చెందిన ఓ ఛానెల్ పేర్కొంది. సల్మాన్ అలీ అఘా అసౌకర్యంగా కనిపించాడని, ముందస్తు చర్యల్లో భాగంగానే ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నాడని తెలిపింది. అయితే సల్మాన్ అలీ అఘాకు ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేవని, అతని మెడ నొప్పి చిన్నదేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) మీడియా మేనేజర్ వివరణ ఇచ్చారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగానే అతను విశ్రాంతి తీసుకున్నాడని, శుక్రవారం ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో అతను బరిలోకి దిగుతాడని తెలిపాడు. ఆసియా కప్‌లోని అన్ని మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉంటాడని స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీకి సన్నాహకంగా జరిగిన ట్రై సిరీస్‌లో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఫైనల్లో అఫ్గాన్‌ను 75 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. ఈ సిరీస్‌లో యూఏఈ కూడా ఆడగా.. మహమ్మద్ నవాజ్ హ్యాట్రిక్ వికెట్‌తో సంచలన విజయాన్నందించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 8వ స్థానంలో ఉన్న పాకిస్థాన్.. సెప్టెంబర్ 14న తమ చిరకాల ప్రత్యర్థి భారత్‌తో తలపడనుంది. ఈ హై-ఓల్టేజ్ మ్యాచ్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. యూఏఈ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉండటం పాకిస్థాన్‌కు కలిసిరానుంది. ప్రస్తుతం పాక్ స్పిన్నర్లు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఈ క్రమంలోనే భారత్, పాక్ మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది.

# లిటిల్ హార్ట్స్ చిత్రంపై ప్రశంసలు కురిపించిన అల్లు అర్జున్

ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న చిన్న చిత్రం 'లిటిల్ హార్ట్స్' మంచి స్పందన పొందుతోంది. ఇప్పటివరకు పలువురు ప్రముఖ టాలీవుడ్ నటులు ఈ సినిమాపై తమ ప్రశంసలు వెల్లగక్కగా, తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ప్రశంసల జాబితాలో చేరారు.

"నవ్వులు పుట్టించే కథ" అంటూ బన్నీ స్పందన

సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్న అల్లు అర్జున్, "లిటిల్ హార్ట్స్ ఒక నవ్వుల ప్రయాణం. ఇందులో మెలోడ్రామా లేదు, సందేశాలు లేవు, కానీ పూర్తి వినోదంతో సాగే ప్రేమకథ" అని పేర్కొన్నారు. సినిమా కథనంలో కొత్తదనాన్ని బన్నీ ప్రత్యేకంగా హైలైట్ చేశారు.

అల్లు అర్జున్ నటీనటుల పనితీరును ప్రశంసిస్తూ, ముఖ్యంగా మౌళి నటనను ప్రశంసించారు. "హీరోయిన్ శివాని నాగరం, హీరో స్నేహితులు, ఇతర పాత్రధారుల ప్రదర్శన చాలా బాగుంది," అని ఆయన అభిప్రాయపడ్డారు.

సాంకేతిక విభాగాలపై కూడా ప్రశంసలు

దర్శకుడు సాయి మార్తాండ్ టేకింగ్‌పై, అలాగే సంగీత దర్శకుడు సింజిత్ యెర్రమల్లి అందించిన సంగీతంపై అల్లు అర్జున్ మెచ్చుకున్నారు. "సినిమాకు మ్యూజిక్ ఒక పెద్ద ప్లస్ పాయింట్," అని అన్నారు. నిర్మాత బన్నీ వాసు థియేటర్లకు ఈ చిత్రాన్ని తీసుకువచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రముఖుల నుంచి వస్తున్న ఆదరణ

అల్లు అర్జున్‌కు ముందు కూడా రవితేజ, నాని, నాగ చైతన్య, అల్లరి నరేశ్ వంటి స్టార్ హీరోలు ఈ సినిమాపై తమ సపోర్ట్



తెలిపారు. చిన్న సినిమాకు ఇంత మంది ప్రముఖుల నుంచి వస్తున్న స్పందన పరిశ్రమలో కొత్త ట్రెండ్‌ను సృష్టిస్తోంది. ఆదిలో ఓటీటీ కోసం ప్లాన్ చేసినా, కథపై నమ్మకంతో 'లిటిల్ హార్ట్స్' చిత్రబృందం థియేటర్లలో విడుదల చేయడం గమనార్హం. ఈ సినిమా విభిన్నత, హాస్యం, వినోదంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

మౌళికి తొలి సినిమాతోనే మంచి గుర్తింపు

ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేసిన మౌళికి ప్రేక్షకుల నుంచి మంచి మార్కులు పడుతున్నాయి. తొలి ప్రయత్నంలోనే నటనకు ప్రశంసలు అందుకోవడం అతడి కెరీర్‌కు మంచి ఆరంభం అవుతుంది.

# ఫ్యాన్స్ కు గిఫ్ట్ ప్యాక్ రెడీ చేస్తున్న ప్రభాస్..

బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్ తో దిల్ ఖుష్ చేయనున్న డార్లింగ్ అక్టోబర్ వస్తుందంటే ప్రభాస్ ఫ్యాన్స్ లో యమా సందడి మొదలైపోతుంది. తమ అభిమాన హీరో పుట్టినరోజుకి అపడేట్స్ వెల్లువెత్తుతాయని వాళ్లకు తెలుసు. సెట్స్ మీద ఇన్ని సినిమాలున్నప్పుడుఅప్‌డేట్స్ కూడా సర్‌ప్లస్‌గా ఉంటాయన్నది వారి ఆశ. మిగిలిన సినిమాల సంగతేమోగానీ, ది రాజాసాబ్ మాత్రం గట్టిగానే రెడీ అవుతోంది. ఇంతకీ గిఫ్ట్ ప్యాక్‌లో ఏం ఉంది?

రాజాసాబ్ సినిమాను పోస్ట్ పోన్ అయిందనే ఫీలింగ్ ఏమాత్రం లేదు డార్లింగ్ ఫ్యాన్స్ లో. డిసెంబర్ లో కాకపోతే సంక్రాంతికి వస్తుంది... అయినా పండక్కి మా వాడి సినిమా వస్తే ఆ కిక్కే వేరప్పా అనే జోష్ కనిపిస్తోంది రెబల్ సైన్యంలో.
ది రాజాసాబ్ సినిమాను పోస్ట్ పోన్ అయిందనే ఫీలింగ్ ఏమాత్రం లేదు డార్లింగ్ ఫ్యాన్స్ లో. డిసెంబర్ లో కాకపోతే సంక్రాంతికి వస్తుంది... అయినా పండక్కి మా వాడి సినిమా వస్తే ఆ కిక్కే వేరప్పా అనే జోష్ కనిపిస్తోంది రెబల్ సైన్యంలో.

ఇంకాస్త టైమ్ దొరికింది కాబట్టి, మరింత క్వాలిటీగా ఇవ్వండి విజువల్స్ ని అనే రిక్వస్టులు మాత్రం వినిపిస్తున్నాయి. అన్నీ వింటున్నామంటున్న ది రాజాసాబ్ మేకర్స్..ఈ సారి అడగకుండానే గుడ్‌న్యూస్ చెప్పేశారు.
ఇంకాస్త టైమ్ దొరికింది కాబట్టి, మరింత క్వాలిటీగా ఇవ్వండి విజువల్స్ ని అనే రిక్వస్టులు మాత్రం వినిపిస్తున్నాయి. అన్నీ వింటున్నామంటున్న ది రాజాసాబ్ మేకర్స్..ఈ సారి అడగకుండానే గుడ్‌న్యూస్ చెప్పేశారు.

కాంతార చాప్టర్ 1తో పాటు ది రాజాసాబ్ ట్రైలర్‌ని విడుదల చేస్తామని అన్నారు. సో... అక్టోబర్ నెల అలా స్టార్ట్ అయ్యా కాగానే మేం హ్యాపీ అంటున్నారు అభిమానులు. కాంతార చాప్టర్ 1 రిలీజ్ కోసం ఇష్టంగా వెయిట్ చేస్తున్నారు.
కాంతార చాప్టర్ 1తో పాటు ది రాజాసాబ్ ట్రైలర్‌ని విడుదల చేస్తామని అన్నారు. సో... అక్టోబర్ నెల అలా స్టార్ట్ అయ్యా కాగానే మేం హ్యాపీ అంటున్నారు అభిమానులు. కాంతార చాప్టర్ 1 రిలీజ్ కోసం ఇష్టంగా వెయిట్ చేస్తున్నారు.
జస్ట్ ఆ ఒక్క అప్‌డేట్‌తోనే ఆగడం లేదు ది రాజాసాబ్ టీమ్. డార్లింగ్ పుట్టినర్నోన ఓ మంచి సాంగ్ లాంచ్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఆల్రెడీ సరికొత్త ట్యూన్స్ తో రెడీ అయిపోయారు మ్యూజిక్ డైరక్టర్. ఇక జనాలు వినడమే



ఆలస్యం అనే కాన్ఫిడెన్స్ తో ఉంది టీమ్.
జస్ట్ ఆ ఒక్క అప్‌డేట్‌తోనే ఆగడం లేదు ది రాజాసాబ్ టీమ్. డార్లింగ్ పుట్టినర్నోన ఓ మంచి సాంగ్ లాంచ్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఆల్రెడీ సరికొత్త ట్యూన్స్ తో రెడీ అయిపోయారు మ్యూజిక్ డైరక్టర్. ఇక జనాలు వినడమే ఆలస్యం అనే కాన్ఫిడెన్స్ తో ఉంది టీమ్.

జస్ట్ రాజాసాబ్ నుంచే కాదు.. ఫౌజీ నుంచి.. స్పిరిట్ నుంచి కూడా ఏదో ఒక అప్‌డేట్ వస్తుందనే ఆశతో ఉన్నారు అభిమానులు. అటు సలార్, కల్కి టీమ్స్ కూడా ఏదో ఒక ఇంట్రస్టింగ్ న్యూస్ తో పలకరిస్తాయనే ఆశ కనిపిస్తోంది అభిమానుల్లో.
జస్ట్ రాజాసాబ్ నుంచే కాదు.. ఫౌజీ నుంచి.. స్పిరిట్ నుంచి కూడా ఏదో ఒక అప్‌డేట్ వస్తుందనే ఆశతో ఉన్నారు అభిమానులు. అటు సలార్, కల్కి టీమ్స్ కూడా ఏదో ఒక ఇంట్రస్టింగ్ న్యూస్ తో పలకరిస్తాయనే ఆశ కనిపిస్తోంది అభిమానుల్లో.

# కేరళలో.. కాంతార 1పై నిషేదం?




గతంలో చిన్న చిత్రంగా కన్నడ నాట విడుదలై ఆ తర్వాత మన దేశాన్ని షేక్ చేసిన చిత్రం కాంతార. రిషబ్ శెట్టి నటించిన ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఇప్పుడు కాంతార చాప్టర్ 1 రూపొందిన విషయం తెలిసిందే. ఈ అక్టోబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉండగా అయా రాష్ట్రాల్లో ఇప్పటికే బిజినెస్‌లు కూడా వేగంగా జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో ఈ చిత్రానికి నిషేధం విధించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. కేరళ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ యూనియన్ అధ్యక్షుడు కే. విజయకుమార్ మాట్లాడుతూ, "కేరళలో ఇతర భాషల సినిమాలను విడుదల చేసే సమయంలో తొలి వారం రోజుకు గరిష్ఠంగా 50% లాభాల్లో వాటా మాత్రమే డిమాండ్ చేయడానికి అనుమతి ఉంది. కానీ కాంతార చాప్టర్ 1 కేరళ హక్కులు తీసుకున్న పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ మాత్రం రెండు వారాల పాటు 55% లాభాలను డిమాండ్ చేస్తోంది. ఇది మా నియమాలకు విరుద్ధం అని అన్నారు. సమయంలో మాత్రమే ప్రత్యేక సందర్భాల్లో 55% లాభాలను పంపిణీదారులకు అనుమతించామని ప్రస్తుత పరిస్థితుల్లో దీనిని అంగీకరించమని తెలిపారు.సినిమా హిస్టరీ బుక్స్
అలాగే ఇంకా ఆయన మాట్లాడుతూ.. "తుదరం చిత్రం కేరళలో భారీ విజయాన్ని సాధించినా, ఇతర రాష్ట్రాల్లో విడుదల చేసినప్పుడు నిర్మాత ఎం. రంజిత్ నష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద బ్యానర్లు ఇతర భాషల సినిమాలకు వచ్చే లాభాల్లో ఎక్కువ వాటాను డిమాండ్ చేస్తుండగా, తమ సినిమాలను ఇతర రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నప్పుడు మాత్రం 30 నుంచి 40 శాతం వరకు మాత్రమే వాటాకు ఒప్పుకుంటున్నారన్నారు."
లాభాల వాటాల విషయంలో ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ యూనియన్ కఠినంగా ఉండంతో.. ఇప్పుడు కాంతార చాప్టర్ 1 కేరళలో విడుదలపై తీవ్ర సందిగ్ధత నెలకొంది. ఈ చిత్రానికి ఉన్న భారీ అంచనాలు, డిస్ట్రిబ్యూషన్ ఒప్పందాలపై వివాదం మూవీ విడుదలలో ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటివరకైతే కేరళలో కాంతార చిత్రం నిషేదంపై వార్తలు బాగానే చక్కర్లు కొడుతున్నాయి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. వారం పది రోజుల్లో ఈ వార్తలపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# అన్ని జానర్లు నావే.. దేన్నీ వదలను అంటున్న నేషనల్ క్రష్

రష్మిక హవా మామూలుగా లేదు. సైలెంట్‌గా వచ్చి సక్సెస్ అయ్యారు ఈ లేడీ. ఇప్పుడు ఆ సక్సెస్‌ని నిలబెట్టుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. నార్త్, సౌత్ తేడా లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నారు మిస్ నేషనల్ క్రష్.
రష్మిక హవా మామూలుగా లేదు. సైలెంట్‌గా వచ్చి సక్సెస్ అయ్యారు ఈ లేడీ. ఇప్పుడు ఆ సక్సెస్‌ని నిలబెట్టుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. నార్త్, సౌత్ తేడా లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నారు మిస్ నేషనల్ క్రష్.
కొత్త ప్రాజెక్టులతో, సరికొత్త కాంబినేషన్లతో దూసుకుపోవడం ఓ వైపు. ఆల్రెడీ పరిచయం ఉన్న.. హిట్ కాంబినేషన్లతో కంటిన్యూ కావడం మరో వైపు.. స్ట్రెస్‌ని రష్మిక హ్యాండిల్ చేస్తున్న సీక్రెట్ ఇదేనని చెప్పుకుంటున్నవాళ్లు కోకొల్లలు.
కొత్త ప్రాజెక్టులతో, సరికొత్త కాంబినేషన్లతో దూసుకుపోవడం ఓ వైపు. ఆల్రెడీ పరిచయం ఉన్న.. హిట్ కాంబినేషన్లతో కంటిన్యూ కావడం మరో వైపు.. స్ట్రెస్‌ని రష్మిక హ్యాండిల్ చేస్తున్న సీక్రెట్ ఇదేనని చెప్పుకుంటున్నవాళ్లు కోకొల్లలు.



# దుల్కర్ కాంత సినిమా విడుదల వాయిదా

మలయాళ యువ హీరో, సౌత్ ఇండస్ట్రీలో ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న దుల్కర్ సల్మాన్ ) ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. తన స్టైలిష్ నటనతో పాటు, మంచి కథలతో ప్రేక్షకులను ఎప్పుడూ కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తూ వస్తున్నాడు. ఆయన నిర్మాణంలో ఇటీవల విడుదలైన లోక సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తోంది. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఊహించని రీతిలో సక్సెస్ కావడంతో, ప్రస్తుతం కలెక్షన్లు దూసుకుపోతున్నాయి.
లోక సినిమా విజయంతో దుల్కర్ ఆనందంలో మునిగిపోయాడు. ఒక నిర్మాతగా తనకు ఇది ఎంతో గొప్ప అనుభూతి అని ఆయన చెబుతున్నాడు. ఈ ప్రాజెక్ట్‌లో కథ ఎంపిక నుంచే అందరి శ్రద్ధని ఆకర్షించేలా ప్రయత్నించామని, ఆ కృషి ఫలితంగా ఇప్పుడు ప్రేక్షకుల ఆదరణ లభిస్తోందని అన్నారు. ప్రస్తుతం కేరళ తో పాటు, ఇతర రాష్ట్రాల్లో కూడా లోకకు మంచి వసూళ్లు వస్తున్నాయి.
అయితే, లోక సినిమా కలెక్షన్ల ప్రభావం దుల్కర్ నటించిన మరో కొత్త సినిమాపై పడింది. ఆయన హీరోగా నటించిన కాంత అనే సినిమా రిలీజ్ కోసం సిద్ధంగా ఉంది. మొదట ఈ నెల 12 న విడుదల చేయాలనుకున్నా, లోక హవా కొనసాగుతున్నందున కాంత సినిమాను వాయిదా వేసినట్లు సమాచారం.రెండు సినిమాలు ఒకేసారి బాక్సాఫీస్‌లో పోటీ పడితే, ఒకదానికి మరొకదానికి నష్టం జరుగుతుందని భావించి, జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఇండస్ట్రీ టాక్.అయితే ఈ సినిమా ప్రస్తుతం మంచి కలెక్షన్లు రాబడుతుండటంతో తన కాంత సినిమా విడుదలను వాయిదా వేశాడు దుల్కర్. ఈ విషయాన్ని ఎక్స్ (%శ%) వేదికగా ప్రకటించాడు.
మా సినిమా ద్వారా మీకు మరింత మెరుగైన అనుభూతి ప్రియమైన ప్రేక్షకులకు.. 'కాంత' టీజర్ విడుదలైనప్పటి నుంచి మీరు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ, మద్దతు మా హృదయాలను హత్తుకున్నాయి. మీ అభిమానం మాకు ఎంతో విలువైనది. మా సినిమా ద్వారా మీకు మరింత మెరుగైన అనుభూతిని అందించాలని మేము కోరుకుంటున్నాం. 'కొత్త లోక' ఘన విజయం సాధించి, బాక్సాఫీస్ వద్ద చంద్ర విజయయాత్ర కొనసాగించాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. అదే ఉత్సాహంతో, మిమ్మల్ని మరో అద్భుతమైన సినీ ప్రపంచంలోకి తీసుకెళ్లడానికి మేము సిద్ధమవుతున్నాం.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609